

# ప్రజాస్పూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శనివారం 07-02-2026 | సంపుటి - 26 | సంచిక -259 | రూ : 4 | పేజీలు: 8





స్తంభించిన

## పార్లమెంట్...

- ఐదోరోజూ అదే తీరు
- లోక్‌సభలో స్పీకర్ తీరుపై ప్రతిపక్షాల ఆగ్రహం
- ఉభయ సభల్లో అంతరాయం.. సోమవారానికి వాయిదా

2లో

ఏం చేశారని

# ఓట్లడుగుతున్నారు..?

- బీజేపీ నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్న
- మోడీ మూడుసార్లు ప్రధాని అయినా స్మార్ట్‌సిటీ కాలేదు
- గల్లీలో మోరీ తీసేందుకు ఢిల్లీ నుంచి మోడీ రావాలా..!
- బీజేపీ, బీఆర్ఎస్‌కు ఓట్లేస్తే మూసీలో వేసినట్టే..
- కేసీఆర్‌ను అరెస్టు నుంచి కాపాడుతుంది కిషన్‌రెడ్డే
- రేవంత్‌రెడ్డి మాదిగ.. రేవంతుద్దీన్ అన్నా స్వీకరిస్తా
- నిజామాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

2లో






2లో

మున్సిపల్ ఎన్నికలు..

## బీజేపీ మేనిఫెస్టో విడుదల

- తెలంగాణలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా
- బీజేపీ గెలిస్తే పెండింగ్ పనుల్లో వెసులుబాటు కల్పిస్తామన్న రామచందర్ రావు
- యువతకు వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేస్తామని హామీ



టీం 11... కల్తీకి, హత్యలకు

## బ్రాండ్ అంబాసిడర్లు

: మంత్రి నారా లోకేశ్

- బూత్ మేనేజ్‌మెంట్ వర్క్‌షాప్‌లో పాల్గొన్న నారా లోకేశ్
- బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపు
- విశాఖ ఉక్కును లాభాల్లోకి తెచ్చింది కూటమి ప్రభుత్వమేనని స్పష్టీకరణ

2లో

జగన్ గుంటూరు పర్యటన..

పలువురు నేతలపై

## కేసులు నమోదు

2లో




సలహాలన్నీ తీసుకోవాలి

## కానీ సరిపోయేది ఎంచుకోవాలి: మోదీ

- విద్యార్థులతో 'పరీక్షా పే చర్చా' కార్యక్రమంలో ప్రధాని
- ఇంటర్నెట్ చీప్ గా వస్తోందని సమయం వృథా చేసుకోవద్దని హితవు
- ఆటలు ఆడటం సరదాగా చూడొద్దు.. అదొక నైపుణ్యమని సూచన

2లో



ఈ తరహా రాజకీయాన్ని

# ఎలా ఎదుర్కోవాలో నాకు తెలుసు

- బలప్రదర్శన కాదు.. అభివృద్ధి ముఖ్యమన్న చంద్రబాబు
- రాయలసీమను ఉద్యాన హబ్‌గా మార్చి చూపిస్తామని వెల్లడి
- గత ప్రభుత్వంలో పోలవరం డయాఫ్రామ్ వాల్ కొట్టుకుపోయిందని విమర్శ
- కల్తీ నెయ్యితో లడ్డూ ప్రసాదం తయారు చేయించారని ఆరోపణ
- భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ



2లో



నడి సముద్రంలో

## ఒడిశా నేవీ ఇంజినీర్ అదృశ్యం!

- మర్చంట్ నేవీ అధికారి సార్థక్ మహాపాత్రో అదృశ్యం
- ఫిబ్రవరి 2న తల్లిదండ్రులతో వీడియో కాల్ ద్వారా మాట్లాడిన నేవీ అధికారి
- మరుసటి రోజు నుంచి అదృశ్యం

2లో

# ఏం చేశారని ఓట్లడుగుతున్నారు..?

నిజామాబాద్: 'బీజేపీకి ఎందుకు ఓటు వేయాలి. మూడుసార్లు మోడీ ప్రధాని అయినా నిజామాబాద్‌ను స్మార్ట్ సిటీ చేయలేకపోయారు. రాష్ట్రంలో బీజేపీ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నా మెట్రో విస్తరణకు, ఔటర్ రింగురోడ్డు విస్తరణకు, మూసీ ప్రక్షాళనకు కేంద్రం నుంచి నిధులు తీసుకు రాకుండా అడ్డుకుంటున్నారు. ఏం తెచ్చారని, ఇచ్చారని ఓట్లు అడుగుతున్నారు.' అని కేంద్ర మంత్రులను, బీజేపీ ఎంపీలను, బీజేపీ నేతలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 'మున్సిపల్ మంత్రిగా నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు ఉమ్మడి జిల్లాలోని ఏడు మున్సిపాల్టీల అభివృద్ధికి రూ.1045 కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నాం. పదేండ్లు బీఆర్ఎస్‌కు, పన్నెండేండ్లు బీజేపీకి అధికారం ఇచ్చినా.. మున్సిపాల్టీలు మురికి కూపంగానే ఉన్నాయి. గల్లీల్లో మోరీలు తీయాలంటే ఢిల్లీ నుంచి మోడీని పిలవాలా..? 'గాడిదకు గడ్డి వేసి ఆవు నుంచి పాలు పిండటం సబబా? బీఆర్ఎస్, బీజేపీకి ఓట్లు వేసి అభివృద్ధి పనులు కాంగ్రెస్ చేయాలంటే సాధ్యమా..? ఇప్పుడు మంచి అవకాశం వచ్చింది. స్థానికంగా మనోడే ఉండాలే. నిజామాబాద్ కార్పొరేషన్‌తో పాటు ఏడు మున్సిపాల్టీల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. మోడీ వద్ద పరపతి ఉందని చెప్పుకునే ఎంపీ అరవింద్ నిజామాబాద్‌ను ఎందుకు స్మార్ట్ సిటీగా ఎంపిక చేయలేదని ప్రశ్నించారు. ఆయన వద్ద పరపతి లేదని అర్థమవుతోందని అన్నారు. నిజామాబాద్ ఔటర్‌రింగ్ రోడ్డుకు నిధులిస్తే తాము వద్దన్నామా..? అని ప్రశ్నించారు. నిజామాబాద్ జిల్లాకు మంజూరైన మూడు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు, తెలంగాణ యూనివర్సిటీలో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి.. మంత్రు లు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్‌రెడ్డి, షబ్బీర్‌అలీతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం బర్దిపూర్ శివారులో రూరల్ ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన 'ప్రజాపాలన ప్రగతిబాట' బహిరంగసభలో ప్రసంగించారు. నిజామాబాద్ జిల్లాకు గొప్ప చరిత్ర ఉందని.. ఖిల్లా జైలు గోడల మీద దాశరథి 'నా తెలంగాణ కోట రతనాల వీణ' అని నినదించారని, ఇక్కడి రైతులు పోరాట పటిమ గలిగిన వారని, చైతన్యవంతులని, జిల్లా రైతుల వ్యవసాయం దేశానికే ఆదర్శమని అన్నారు. ఇక్కడి రైతుల పక్షాన పోరాటం చేయడంతో కాంగ్రెస్ అధిష్టానం దృష్టిలో పడి సీఎం అయ్యానని, తన మనుసులో నిజామాబాద్‌కు ప్రత్యేక స్థానం ఉన్నట్టు వెల్లడించారు. నిజామాబాద్ జిల్లాకు అత్యధిక నిధులు మంజూరు చేయడానికి శాయశక్తులా ప్రయత్నిస్తానని తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికలు..

# బీజేపీ మేనిఫెస్టో విడుదల

హైదరాబాద్ : తెలంగాణలో బీజేపీ మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసింది. మున్సిపల్ ఎన్నికల రాష్ట్ర సహ ఇన్‌ఛార్జ్‌లు అశోక్ పర్ణామి, రేఖా శర్మతో కలిసి 'వికసిత్ తెలంగాణ.. బీజేపీ సంకల్ప పత్రం' పేరుతో మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ గెలిస్తే పెండింగ్ పనుల్లో వెసులుబాటు కల్పిస్తామని, మోడ్రన్ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులను పారదర్శకంగా ఖర్చు చేస్తామని తెలిపారు. అవినీతిరహిత మున్సిపాలిటీలే తమ లక్ష్యమని తెలిపారు. కబ్జాలపై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. యువతకు వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు బీజేపీని చూసి భయపడుతున్నాయని అన్నారు. కేంద్రం తెలంగాణకు ఏమిచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారని, ఏ జిల్లాకు ఎంతిచ్చామో కూడా చెబుతామని అన్నారు. మరి రేవంత్ రెడ్డి ఏమిచ్చారో చెబుతారా అని నిలదీశారు. బీజేపీ కార్యకర్తలపై పోలీసులు దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పోలీసులను తమ కార్యకర్తల్లా ఉపయోగించుకుంటోందని అన్నారు.

## జగన్ గుంటూరు పర్యటన...

# పలువురు నేతలపై కేసులు నమోదు

అమరావతి : అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించేందుకు వైసీపీ అధినేత చేపట్టిన గుంటూరు పర్యటన సందర్భంగా వైసీపీ నేతలు హల్ చల్ చేశారు. పోలీసు యాక్ట్ 30ను పట్టించుకోకుండా అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించారు. ఈ క్రమంలో పలువురు వైసీపీ నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం... నల్లపాడులో పోతిన మహేశ్, బలసాని కిరణ్ కుమార్ పై కేసు నమోదయింది. మంగళగిరిలో నూనె ఉమామహేశ్వర్ రెడ్డి, తాడేపల్లిలో దొంతిరెడ్డి వేమారెడ్డిపై, నగరంపాలెం ప్రాంతంలో పానుగంటి చైతన్య, నూరి ఫాతిమా, గుంటూరు పట్టాభిపురంలో అంబటి మురళిపై కేసులు నమోదయ్యాయి. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ... వైసీపీ నేతలు చేపట్టిన ర్యాలీల కారణంగా గుంటూరులోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడిందని తెలిపారు. పోలీసు నిబంధనలను ఉల్లంఘించడం, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించడం చట్ట విరుద్ధమని చెప్పారు. ఈ క్రమంలో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

# స్తంభించిన పార్లమెంట్

న్యూఢిల్లీ : మోడీ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు చేపట్టిన ఆందోళనతో పార్లమెంట్ శుక్రవారం స్తంభించింది. ఉభయ సభల్లో వరుసగా ఐదో రోజు అంతరాయం కలిగింది. లోక్‌సభ, రాజ్యసభ ఎలాంటి ముఖ్యమైన చర్చలు జరపకుండానే సోమవారం వరకు వాయిదా పడ్డాయి. అమెరికా ప్రయోజనాలకు పూర్తిగా లొంగిపోవడం, వాణిజ్య ఒప్పందాలపై సంతకం చేయడం, భారత్‌చైనా ఉద్రిక్తత సమయంలో కీలకమైన నిర్ణయాలను ఆలస్యం చేయడం వంటి ఆరోపణలను మోడీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ప్రధానంగా చేశాయి. శుక్రవారం లోక్‌సభ ప్రారంభమైన వెంటనే, ప్రతిపక్షాలు తీవ్ర నిరసనలు తెలిపాయి. మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణే రాసిన వివాదాస్పద పుస్తకం 'ఫర్ ది స్టార్స్ ఆఫ్ డెస్టినీ' చిత్రాలతో కూడిన బ్యానర్‌లను పట్టుకుని ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేశారు. 'నియంతృత్వాన్ని అనుమతించరు', 'ప్రతిపక్షాలను మాట్లాడటానికి అనుమతించాలి', 'నరేంద్ర లొంగిపోయారు' వంటి నినాదాలు సభలో హోరెత్తాయి. దీని తరువాత, సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. సభ తిరిగి సమావేశమైనప్పుడు కూడా ప్రతిపక్షాల నిరసనలు తగ్గలేదు. పోస్టర్లు, ప్లకార్డులు, బ్యానర్ల నినాదాలు కొనసాగాయి. ప్రధాని లోక్‌సభను ఎదుర్కోవడానికి భయపడుతున్నారని లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. ఈ సమావేశంలో 19 గంటల 13 నిమిషాలు నిరంతర నిరసనలతో సమయం వృథా అయ్యిందని స్పీకర్ ఆరోపించారు. అయితే, ప్రతిపక్షాల డిమాండ్లను ఆమోదించే వరకు బడ్జెట్ చర్చలకు తాము ఏ విధంగానూ సహకరించబోమని, తమ వైఖరిలో మార్పు లేదని ప్రతిపక్షం స్పష్టం చేసింది. అనంతరం సభను సోమవారం వరకు వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు. రాజ్యసభలో కూడా ఇలాంటి నిరసనలే జరిగాయి. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాల నిరసనలు పార్లమెంటు వెలుపలా కొనసాగాయి. 'ఎటువంటి ఒప్పందం అనుమతించబడదు' అనే బ్యానర్‌తో ప్రతిపక్ష సభ్యులు పార్లమెంట్ గేటు వద్ద నిరసన తెలియజేశారు. సస్పెండైన ఎంపీలు కూడా ఈ నిరసనలో పాల్గొన్నారు.

**స్పీకర్ తీరుపై విమర్శలు**

ప్రధానిపై ప్రతిపక్ష సభ్యులు దాడి చేయాలని ప్లాన్ చేశారనే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆరోపణలపై విమర్శలు తీవ్రమయ్యాయి.

## హిందూపురంలో కాల్పుల కలకలం..

# రౌడీషీటర్‌పై పోలీసుల ఫైరింగ్

హిందూపురం : శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం నియోజక వర్గంలో కాల్పుల ఘటన కలకలం సృష్టించింది. చిలమత్తూరు మండలం ఎర్రకొండ అటవీ ప్రాంతంలో నాగేంద్ర అనే రౌడీషీటర్‌పై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో బుల్లెట్ నాగేంద్ర కాలిలోకి దూసుకెళ్లి, అతను తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం, నాగేంద్రను అరెస్ట్ చేసేందుకు సీఐ ఆంజనేయులు, కానిస్టేబుల్ రవి వెళ్లగా, అతను వారిపై కత్తితో దాడి చేశాడు. అనంతరం అక్కడి నుంచి తప్పించుకుని పారిపోతుండటంతో, ఆత్మరక్షణ కోసం సీఐ ఆంజనేయులు అతనిపై కాల్పులు జరిపినట్లు సమాచారం. నిందితుడు నాగేంద్రపై ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కలిపి సుమారు 90 కేసులు ఉన్నాయి. గతంలో హిందూపురంలో అత్తాకోడళ్లపై జరిగిన గ్యాంగ్‌రేప్ కేసులో కూడా ఇతను ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. చాలాకాలంగా తప్పించుకు తిరుగుతున్న నాగేంద్ర కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజా ఘటన చోటుచేసుకుంది. బుల్లెట్ గాయంతో పట్టుబడిన నాగేంద్రను పోలీసులు అదుపులోకి తీసుకుని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఈ తరహా రాజకీయాన్ని ఎలా ఎదుర్కోవాలో నాకు తెలుసు

అమరావతి : వైసీపీ అధినేత జగన్ పరామర్శ యాత్రలపై సీఎం చంద్రబాబు ఎదురుదాడికి దిగారు. పరామర్శల పేరుతో గంటల తరబడి ట్రాఫిక్ ఆపి ప్రజలను ఇబ్బంది పెట్టడం, బలప్రదర్శనలతో రౌడీయిజం చేయడం వంటి రాజకీయాలు తన దగ్గర చెల్లవని, ఈ తరహా రాజకీయాన్ని ఎలా ఎదుర్కోవాలో తనకు బాగా తెలుసని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడకుండా కేవలం రాజకీయం కోసం బలప్రదర్శనలు చేయడం సరికాదని, ఎన్నికల సమయంలో సత్తా చాటాలని ఆయన హితవు పలికారు. గతంలో కాన్వాయ్‌తో ఒకరి మరణానికి కారణమవ్వడం, బంగారుపాళ్యంలో మామిడి రైతుల కాయలను తొక్కించడం వంటి చర్యలు వారి రౌడీయిజానికి నిదర్శనమని విమర్శించారు. కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు నియోజకవర్గం, కలుగట్లలో మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు. గత ఐదేళ్ల పాలనలో శ్రీవేంకటేశ్వర స్వామి ప్రతిష్టను దెబ్బతీసేలా కల్తీ ప్రసాదంతో టీటీడీని అపవిత్రం చేశారని చంద్రబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. బాత్రూంలు శుభ్రపరిచే రసాయనాలతో తయారుచేసిన కల్తీ నెయ్యితో లడ్డూలు చేయించారని, దీనిపై సీబీఐ, సిట్ క్లీన్‌చిట్ ఇచ్చిందని అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. తాము ఇప్పుడు ఆ తప్పును సరిదిద్ది, నాణ్యమైన లడ్డూ ప్రసాదాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఒకవైపు ప్రతిపక్ష రాజకీయ శైలిపై విమర్శలు గుప్పిస్తూనే, మరోవైపు తమ ప్రభుత్వ అభివృద్ధి అజెండాను, ముఖ్యంగా రాయలసీమ ప్రగతికి సంబంధించిన ప్రణాళికలను ఆయన వివరించారు. ఒకప్పుడు కరవుతో అల్లాడిన రాయలసీమను ఉద్యాన హబ్‌గా మారుస్తున్నామని, ఏటా 200 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తులు ఈ ప్రాంతం నుంచే వస్తున్నాయని చెప్పారు. డ్రిప్ ఇరిగేషన్ వంటి సౌకర్యాలతో సీమకు నీరందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. తాను రాయలసీమ బిడ్డనని, ఎన్టీఆర్ కూడా ఈ ప్రాంత ముద్దుబిడ్డేనని గుర్తుచేశారు. గత పాలకులు పోలవరాన్ని గోదాట్లో ముంచేశారని, డయాఫ్రామ్ వాల్ కొట్టుకుపోయేలా చేసి రూ.400 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. ఇప్పుడు తాము అదనంగా రూ.1000 కోట్లతో డయాఫ్రామ్ వాల్‌ను పునర్నిర్మిస్తున్నామని, గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీళ్లిచ్చి, శ్రీశైలం నీటిని రాయలసీమకు మళ్లించిన దూరదృష్టి తమదని పేర్కొన్నారు. రాయలసీమ లిఫ్ట్ పేరిట గత పాలకులు డ్రామాలు ఆడారని, అనుమతులు లేవని ఎన్జీటీ ఆపినా మళ్లీ నాటకాలు మొదలుపెట్టారని ఎద్దేవా చేశారు. తాము వెస్ట్ కర్నూలులో వేదవతి ప్రాజెక్టు, గురు రాఘవేంద్ర, రాజోలిబండ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గుండ్రేవుల ప్రాజెక్టుపై పొరుగు రాష్ట్రాలతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని, ప్రజలపై ఎలాంటి భారం మోపబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు.

## నడి సముద్రంలో

# ఒడిశా నేవీ ఇంజినీర్ అదృశ్యం!

ఫిబ్రవరి 6 : సింగపూర్ నుంచి చైనా వెళుతున్న నౌకలోని భారత్‌కు చెందిన మర్చంట్ నేవీ అధికారి ఒకరు అదృశ్యమయ్యారు. గత ఏడాది జులైలో ఒక ప్రైవేటు షిప్పింగ్ కంపెనీలో ఒడిశాకు చెందిన సార్థక్ మహాపాత్రో ఉద్యోగంలో చేరాడు. అతడు ప్రయాణిస్తున్న నౌక సింగపూర్ నుంచి చైనాకు తిరిగి వస్తోంది. ఫిబ్రవరి 2వ తేదీన తల్లిదండ్రులు, స్నేహితుల అతడు వీడియో కాల్ ద్వారా మాట్లాడాడు. మరుసటి రోజు నుంచి అతడిని సంప్రదించేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నించినప్పటికీ సాధ్యం కాలేదు. సార్థక్ కనిపించడం లేదని ఆ తర్వాత షిప్పింగ్ కంపెనీ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చింది. సార్థక్ కోసం గాలింపు చర్యలు ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకుని, తన కొడుకును త్వరగా తీసుకురావాలని సార్థక్ తల్లి విజ్ఞప్తి చేశారు.

# సలహాలన్నీ తీసుకోవాలి.. కానీ సరిపోయేది ఎంచుకోవాలి: మోదీ

ఢిల్లీ :"సలహాలు అన్నీ తీసుకోవాలి కానీ మనకు సరిపోయే సలహానే ఎంచుకోవాలి" అని ప్రధాని నరేంద్ర మోదీ విద్యార్థులకు సూచించారు. చదువు, విశ్రాంతి, అలవాట్లు, నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడంలో ఒక బ్యాలెన్స్ ఉండేలా చూసుకోవాలని చెప్పారు. ఆటలను సరదాగా తీసుకోవద్దని, అదొక నైపుణ్యమని హితవు పలికారు. ఈ మేరకు 'పరీక్షా పే చర్చ' కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ విద్యార్థులతో ముచ్చటించారు. పనితీరుకు సంబంధించి ప్రజలు తనకు ఎన్నో విషయాలు చెబుతుంటారని, వారు ఇచ్చే సలహాలు అన్నీ దేశ ప్రధానిగా తాను స్వీకరిస్తానని మోదీ చెప్పారు. ఇలా స్వీకరించిన సలహాలు సూచనలతోనే తన పనివేళల్లో మార్పులు చేసుకున్నట్లు విద్యార్థులకు వివరించారు. అయితే, తాను విలువలను మాత్రం వదులుకోలేదని వివరించారు. ఈ సందర్భంగా జూదం జోలికి వెళ్లవద్దని వారిని హెచ్చరించారు. ఇంటర్నెట్ తక్కువ ధరకే లభిస్తుందని సమయం వృథా చేసుకోద్దని హితవు పలికారు. పరీక్షలను పండుగలా చేసుకోవాలని, మీతో మీరే పోటీపడాలని మోదీ వారికి సూచనలు చేశారు.

# టీం 11... కల్తీకి, హత్యలకు బ్రాండ్ అంబాసిడర్లు: మంత్రి నారా లోకేశ్

అమరావతి : 'టీం 11' బృందం కల్తీ మద్యం, కల్తీ నెయ్యి, బాబాయి హత్యకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారిందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. దేవుడిని అడ్డం పెట్టుకుని రూ.250 కోట్లు దోచుకుని, ఇప్పుడు కల్తీ నెయ్యి కేసులో క్లీన్‌చిట్ వచ్చిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలని ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన బూత్ మేనేజ్‌మెంట్ వర్క్‌షాప్‌లో లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పార్టీ సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు అనే విషయాన్ని జీవితాంతం గుర్తుంచుకోవాలి. నాయకులు ఎంత ఎదిగినా, ఎన్ని ఇబ్బందులు వచ్చినా చివరకు మన దేవాలయం లాంటి టీడీపీ ఆఫీసుకే వస్తారు. పార్టీని బలోపేతం చేసేందుకు మనం అహర్నిశలు కష్టపడాలి" అని చంద్రబాబు చెప్పిన మాటలను గుర్తుచేశారు.

*** బూత్ స్థాయి నుంచే పార్టీ పునర్నిర్మాణం**

"గ్రామస్థాయి నుంచి కాదు, బూత్ స్థాయి నుంచి పార్టీని పునర్నిర్మాణం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టాం. బూత్ స్థాయిలో బలంగా ఉంటేనే టీడీపీ బలంగా ఉంటుంది" అని లోకేశ్ స్పష్టం చేశారు. 2019 ఎన్నికల తర్వాత కొన్ని బూత్‌లలో వేవ్ ఉన్నా ఎందుకు గెలవలేకపోయామనే కారణాలను అన్వేషించాలన్నారు. తన అనుభవాన్ని వివరిస్తూ, "1985 తర్వాత మంగళగిరిలో టీడీపీ జెండా ఎగరలేదు. 2019లో 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయినప్పుడు కలిగిన బాధ, ఆవేదన నాలో కసి పెంచింది. ఓడిన చోటే గెలవాలని కార్యకర్తలతో కలిసి బూత్‌ల వారీగా సమీక్షించి, నాలుగేళ్లు తూచా తప్పకుండా పనిచేసి విజయం సాధించాం" అని తెలిపారు. సంస్థాగత నిర్మాణంపై నమ్మకంతోనే గెలిచానని, ఇప్పుడు అదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

**నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం**

ఐదు జోన్లలో 4,772 బూత్‌లను బలోపేతం చేసేందుకు 903 మంది సీనియర్ నాయకులను నియమించినట్లు లోకేశ్ వెల్లడించారు. "ప్రతి నాయకుడు బూత్‌కు కనీసం ఒక రోజు కేటాయించి, అక్కడి పరిస్థితులను తెలుసుకుని, పార్టీ బలోపేతానికి నివేదిక ఇవ్వాలి. ఇకపై బూత్ పనితీరు ఆధారంగానే రాజకీయ భవిష్యత్తు ఉంటుంది. కష్టపడి పనిచేసిన వారికే పార్టీలో పదవులు దక్కుతాయి," అని ఆయన స్పష్టం చేశారు. పసుపు జెండా కోసం ప్రాణాలు త్యాగం చేసిన అంజిరెడ్డి తాత, మంజుల, చెన్నుపాటి గాంధీ, తోట చంద్రయ్య వంటి కార్యకర్తలే తనకు స్ఫూర్తి అని అన్నారు.

*** కూటమి ప్రభుత్వ ఘనతలను వివరించాలి**

"దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయి. విశాఖ ఉక్కును లాభాల్లోకి తీసుకువచ్చిన ఘనత డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్‌ది. విశాఖ రైల్వే జోన్ సాధించుకున్నాం. అమరావతి, పోలవరం పనులు వేగవంతం చేశాం. కర్నూలులో త్వరలోనే హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తాం," అని లోకేశ్ తెలిపారు. రూ.4 వేల పింఛను, తల్లికి వందనం, అన్న క్యాంటీన్ల పునఃప్రారంభం, 16 వేల టీచర్ పోస్టుల భర్తీ వంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు.

**కూటమిలో విడాకులు ఉండవు**

"రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. కనీసం 15 ఏళ్లు కలిసికట్టుగా ముందుకు వెళితేనే అభివృద్ధి సాధ్యమని పవనన్న చెప్పారు. మన కూటమిలో విడాకులు, మిస్ ఫైర్‌లు, క్రాస్ ఫైర్‌లు ఉండవు. ఏవైనా సమస్యలుంటే మూడు పార్టీలు కూర్చొని చర్చించుకుంటాయి. వైసీపీ మన మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తుంది, అందరూ అప్రమత్తంగా ఉండాలి" అని లోకేశ్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# డివిజన్ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం

*** అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



శేరిలింగంపల్లి, ప్రజాస్ఫూర్తి : డివిజన్ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని అల్విన్ కాలనీ ఫేస్ 1, సాయి నగర్ వెస్ట్ , సాయి నగర్ ఈస్ట్ కాలనీలలోని పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనుల పై డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎమ్.సి అధికారులు, కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పాదయాత్ర చేస్తూ పర్యటించిన కాలనీలలో కొంతమేర డ్రైనేజీ, సీసీ రోడ్లకు సంబందించిన పెండింగ్ వర్క్స్ ఉన్నాయని, వాటిని శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి , సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాంక్షన్ చేయించి అతి త్వరలో నిర్మాణ పనులు మొదలుపెడతామని హామీ ఇచ్చారు. కాలనీలలో కొన్నిచోట్ల డామేజ్ అయిన మ్యాన్హోల్ మూతలను వెంటనే తొలగించి కొత్తవి అమర్చాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. కాలనీలలో స్ట్రీట్ లైట్స్, డ్రైనేజీ ఓవర్ ఫ్లో, పారిశుధ్యానికి సంబంధించి సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు కార్పొరేటర్ కి వివరించగా కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి కాలనీ వాసులు తెలియచేసిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. దశల వారిగా అభివృద్ధి పనులు చేపడుతామని, కాలనీలో పెండింగ్లో ఉండి అసంపూర్తిగా మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, వెంకటేశం గౌడ్, ప్రభాకర్, శివరాజ్ గౌడ్, రాజేష్ చంద్ర, ప్రకాష్, గోపాల్, శేఖర్, శ్రీధర్, సంతోష్ బిరాధర్, ఉమేష్, లింగం, సుధాకర్, సత్తయ్య, రమేష్, టి.రామిరెడ్డి, కుమార చారి, పి.రఘు, శంకర్, జైహింద్ రెడ్డి, పి. రాములు, సునీల్ గౌడ్, జి.ఎచ్.ఎమ్.సి అధికారులు ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, యుబీడి నాగరాణి, ఎంటమాలజీ సూపర్వైజర్ డి.నరసింహులు, వాటర్ వర్క్స్ సూపర్వైజర్లు శ్రీనివాస్ , శివ, స్ట్రీట్ లైట్స్ సూపర్వైజర్ నరేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ కు చిన్నారుల స్వరం

*** రాధిక చౌరస్తాలో అవగాహన కార్యక్రమం**



కాప్రా, ప్రజాస్ఫూర్తి : రాధిక చౌరస్తాలో గౌతమ్ మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలతో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ లింగారెడ్డి, ఏఎస్ఐ నర్సింహులు , వారి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల చేత ప్రజలకు ట్రాఫిక్ రూల్స్ ప్రాధాన్యతను వివరించారు. ముఖ్యంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఎలా పాటించాలి, రోడ్డు దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాహనదారులు నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. చిన్న వయసులోనే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా తయారవుతారని ట్రాఫిక్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం రాధిక చౌరస్తాలో వచ్చిన ప్రజలను ఆకట్టుకుని ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎంవీ శేషు కుమారి, పి పి టి ఇంచార్జ్ శ్వేతా రెడ్డి, టీచర్లు అశ్విని, రష్మీ, సహాన, ఉషా, కోమల్, జితేందర్, నరేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హేతుబద్ధీకరణ పేరుతో విద్యార్థులకు అన్యాయం చేయొద్దు

*** బీసీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్**




ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ప్రభుత్వం హేతుబద్ధీకరణ పేరుతో ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం సరికాదని బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ (బీసీటీఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ అన్నారు. శుక్రవారం సిరిసిల్లలో నిర్వహించిన అసోసియేషన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సింది పోయి, విద్యను సామాన్యులకు అందని ద్రాక్షగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 20 నుండి 60 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలు అధికంగా ఉన్నాయని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం జీవో నెంబర్ 25ను వెంటనే సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. 40 మంది విద్యార్థులు ఉన్న చోట ఇద్దరు, 60 మంది విద్యార్థులు ఉన్న చోట ముగ్గురు ఉపాధ్యాయులను కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుడిపోస్టును మంజూరు చేయాలని, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీటీఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు వికృతి లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి బండారి మల్లేశం, జిల్లా అధ్యక్షులు పులి రాంగోపాల్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల సుధాకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తాటికొండ కృష్ణహరి, వనపర్తి మల్లేశం, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించి ఆశీర్వదిస్తే.. అభివృద్ధితో రుణం తీర్చుకుంటా

*** 18వ వార్డు గుగులోతు అరుణ శంకర్ నాయక్**




చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: కౌన్సిలర్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న తనను ఆదరించి.. ఆశీర్వదిస్తే.. వార్డును అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటానని 18వ వార్డు గుగులోతు అరుణ శంకర్ నాయక్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 18వ వార్డులో ఇంటింటి ప్రచారం శుక్రవారం ముమ్మరంగా నిర్వహించారు. ప్రతి గడపకు తిరుగుతూ వారి కుటుంబ సభ్యులను అప్యాయంగా పలకరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా గుగులోతు అరుణ శంకర్ నాయక్ మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి ధ్యేయంగా మీ ముందుకు వచ్చానన్నారు. చెయ్యి గుర్తుకు ఓటు వేసి తనకు అవకాశం కల్పిస్తే, రాబోయే 5సంవత్సరాల కాలంలో వార్డును కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి చేస్తానన్నారు. చెయ్యి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్, మాజీ వార్డు సభ్యులు కాసోజు లింగాచారి, కాసోజు గోవర్ధన చారి, తూర్పాటి నర్సింహ్మ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు తడక అమర్, గుర్రం వెంకటేష్, ఓర్సు రాజు, వలందాసు యోగేష్, కాసోజు మధు, కాసోజు నవీన్ కుమార్, మాదని గోపాల్, మాదని ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.




## అక్షరలో ఘనంగా

### ఇంగ్లీష్ ఎక్స్ పో ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన

ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : అక్షర స్కూల్లో విద్యార్థుల భాషా నైపుణ్యాలను పెంపొందించాలనే ఉద్దేశంతో ఇంగ్లీష్ఎక్స్పోను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ ఎక్స్ పోలో విద్యార్థులు ప్రసంగాలు, స్కిట్లు, రోల్ ప్లేలు, కథా కథనం, డిబేట్లు, పదజాల ఆటలు, మోడల్ ప్రదర్శనలు ద్వారా తమ ఇంగ్లీష్ పరిజ్ఞానాన్ని చాటుకున్నారు. విద్యార్థుల ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. పాఠశాల చైర్మన్ కక్కిరేణి లక్ష్మీనారాయణ, అకాడమిక్ డైరెక్టర్ పోలోజు నాగేందర్, ప్రిన్సిపాల్ పోలోజు అనూష హాజరై మాట్లాడారు. నేటి ప్రపంచంలో ఇంగ్లీష్ భాష ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థులు భాషా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఇలాంటి వేదికలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో ఉపయోగపడతాయని ప్రశంసించారు. అక్షర స్కూల్లో విద్యతో పాటు సహపాఠ్య కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల నిబద్ధత వల్ల ఈ ఇంగ్లీష్ ఎక్స్ పో విజయవంతమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో గురుకుల్ ఇంగ్లీష్ ట్రైనర్ శివాని, హరికృష్ణ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## సీఎం రేవంత్ రెడ్డి కాదు రైఫిల్ రెడ్డి

*** కులాల మధ్య చిచ్చుపెట్టే విధంగా సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు..**

*** బిజెపి నాయకులు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ..:**

ప్రజా స్ఫూర్తి, నల్లగొండ: సీఎం రేవంత్ రెడ్డి కాదని రైఫిల్ రెడ్డి అని ఆయన రాష్ట్రాన్ని పాలిస్తున్న తీరు అదే విధంగా ఉందని బిజెపి నాయకులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆరోపించారు. పోలీసులను, అధికారులను అడ్డం పెట్టుకొని సిట్ పేరుతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని దుయ్యబట్టారు. శుక్రవారం నల్లగొండ బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి సీఎం అని మరిచి నోటికి వచ్చినట్లు మాట్లాడడం సిగ్గుచేటని, రాష్ట్రంలో మత విద్వేషాలను రెచ్చగొట్టే విధానంలో నియంత్రణ చట్టాలను తీసుకువస్తామన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలు కులాల మధ్య చిచ్చుపెట్టే విధంగా సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. ఇటీవల నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెడితే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలలో ఓడిపోతామని భయంతోనే మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తున్నారని దుయ్య బట్టారు. పనికిమాలిన మాటలు మాట్లాడుతున్న వెధవ రేవంత్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంఐఎం పార్టీ రోహింగ్యాలకు ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తుందని మరో ఎంఐఎం కింద కాంగ్రెస్ అనే విధంగా నల్లగొండలో మారిపోయిందన్నారు. బిజెపి టిఆర్ఎస్ పార్టీలో ఒకటేనని మాట్లాడడం సిగ్గుచేటని ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన దొంగ అన్నారు. అక్రమాలకు అవినీతి ఆరోపణలతో ఉన్న టిఆర్ఎస్ నేతలను జైలుకు పంపే దమ్ము రేవంత్ రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా 50 శాతం మున్సిపాలిటీలపై కాషాయ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించడంపై అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ కు నిధులు కేటాయింపు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కార్పొరేషన్ ఎన్నికల్లో ఓడిపోయిన తనకేం కాదని కార్లు, హెలికాప్టర్లలో తిరుగుతానని తనకేం నష్టం లేదని మాట్లాడడం తగదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే సమయంలో ఇచ్చిన ఈ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని టిఆర్ఎస్ పార్టీ ఒడిసిన ముచ్చట.. మునిగిపోయిన నావా అన్నారు. రాష్ట్రంలో అసలు పోటీ బిజెపి కాంగ్రెస్ మధ్య ఉంటుందని ప్రజలంతా ప్రధాని నరేంద్ర మోడీ బిజెపి వైపు ఉన్నారన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కుమార్, గోలి మధుసూదన్ రెడ్డి, చింత ముత్యాలరావు, బండారు ప్రసాద్, శ్రీనివాస్, ఎల్లయ్య, రామ్మోహన్, పోతెపాక లింగస్వామి, బోగరి అనిల్ కుమార్, మిర్యాల వెంకటేశం, పెరిక మణికుమార్, బిక్షం తదితరులున్నారు.

## సెల్ఫోన్ దొంగకు రెండేళ్ల జైలు శిక్ష

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ఆసుపత్రిలో సెల్ఫోన్ చోరీకి పాల్పడిన నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష, రూ. 2000 జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ శుక్రవారం తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళ్తే.. ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన ఓ మహిళ ముస్తాబాద్లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, 2025 సెప్టెంబర్ 11వ తేదీ అర్ధరాత్రి ముస్తాబాద్కు చెందిన మీస విష్ణు ఆసుపత్రిలోకి చొరబడి ఆమె సెల్ఫోన్ను ఎత్తుకెళ్లాడు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన ముస్తాబాద్ ఎస్.ఐ గణేష్, నిందితుడిని పట్టుకుని రిమాండ్కు తరలించి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెలుమల సందీప్ తన వాదనలను వినిపించగా, కోర్టు కానిస్టేబుల్ దేవేందర్ సాక్షులను న్యాయస్థానంలో ప్రవేశపెట్టారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష ఖరారు చేశారు.

## మున్సిపల్ ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం




ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: మున్సిపల్ ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, ఉద్యోగులు, పోలింగ్ , సహాయక సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.ఈ నెల 07, 08 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అశ్వారావుపేట, ఇల్లందు, కొత్తగూడెం మున్సిపాలిటీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో ఓటు వేయవచ్చన్నారు.ఎన్నికల విధుల ఉత్తర్వు ప్రతిలిపి, ఉద్యోగ గుర్తింపు కార్డు, ఓటర్ ఐడీ (ఈపీఐసీ), ఒక పాస్పోర్ట్ సైజు ఫోటో తీసుకురావాలని సూచించారు. అవసరమైన ధృవీకరణ అనంతరం పోస్టల్ బ్యాలెట్ జారీ చేసి, గోప్యతతో ఓటు వేసి సీల్ చేసిన డ్రాప్ బాక్స్ లో వేయాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కోరారు.

## నూతనంగా నిర్మితమవుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ




ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: చర్ల మండలంలోని ఏజెన్సీ ప్రాంత వాసులకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందించేందుకు వద్దిపేట,పూసుగుప్ప గ్రామాల మధ్యలో నాలుగు కోట్ల యాభై లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మితమవుతున్న బ్రిడ్జి పనులను శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు.బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అక్కడ ఉన్న అధికారులకు సూచించారు. అనంతరం దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ ను సందర్శించి అక్కడ విధులలో ఉన్న పోలీస్ అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా,సైబర్ నేరాల పట్ల ప్రజలకు నిరంతరం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఎస్సై గణేష్,మ సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మేందర్ విజయం ఖాయం

*** వర్కాల శ్రీకాంత్**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: కాంగ్రెస్ పార్టీ 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కొండూరు ధర్మేందర్ గౌడ్ విజయం ఖాయమైందని ఆ పార్టీ నాయకుడు వర్కాల శ్రీకాంత్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ పరిధి తంగడపల్లి గ్రామం 5వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి ధర్మేందర్ గౌడ్ గెలుపును కాంక్షిస్తూ శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి ధ్యేయంగా మీ ముందుకు వస్తున్న యువ నాయకుడు కొండూరు ధర్మేందర్ గౌడ్ ను ఆదరించి ఆశీర్వదించాలన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో 5వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాడన్నారు. ప్రచారం చేస్తున్న క్రమంలో వస్తున్న ఆదరణ చూస్తుంటే గెలుపు దాదాపు ఖాయం అయిందనిపిస్తుందన్నారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో చెయ్యి గుర్తుకు ఓటు వేసి ధర్మేందర్ గౌడ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## అవకాశం ఇవ్వండి.. అభివృద్ధితోనే నిరూపించుకుంటా

* **కాంగ్రెస్ పార్టీ 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బద్రి గాలయ్య**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: తనను ఆదరించి అవకాశం కల్పిస్తే.. వార్డును అభివృద్ధి చేసి నిరూపించుకుంటానని కాంగ్రెస్ పార్టీ 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బద్రి గాలయ్య అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లక్కారం 8వ వార్డులో శుక్రవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ మహిళలను, వృద్ధులను కలుస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ అభివృద్ధి ధ్యేయంగా వార్డు ప్రజల ముందుకు వస్తున్నానన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో బరిలోకి దిగానన్నారు. ఎనిమిదవ వార్డును చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోనే ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## ఆదరించి ఆశీర్వదిస్తే.. అభివృద్ధితో రుణం తీర్చుకుంటా

* **18వ వార్డు గుగులోతు అరుణ శంకర్ నాయక్**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: కౌన్సిలర్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న తనను ఆదరించి.. ఆశీర్వదిస్తే.. వార్డును అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటానని 18వ వార్డు గుగులోతు అరుణ శంకర్ నాయక్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 18వ వార్డులో ఇంటింటి ప్రచారం శుక్రవారం ముమ్మరంగా నిర్వహించారు. ప్రతి గడపకు తిరుగుతూ వారి కుటుంబ సభ్యులను అప్యాయంగా పలకరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా గుగులోతు అరుణ శంకర్ నాయక్ మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి ధ్యేయంగా మీ ముందుకు వచ్చానన్నారు. చెయ్యి గుర్తుకు ఓటు వేసి తనకు అవకాశం కల్పిస్తే, రాబోయే 5సంవత్సరాల కాలంలో వార్డును కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి చేస్తానన్నారు. చెయ్యి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్, మాజీ వార్డు సభ్యులు కాసోజు లింగాచారి, కాసోజు గోవర్ధన చారి, తూర్పాటి నర్సింహ్మా, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు తడక అమర్, గుర్రం వెంకటేష్, ఓర్సు రాజు, వలందాసు యోగేష్, కాసోజు మధు, కాసోజు నవీన్ కుమార్, మాదని గోపాల్, మాదని ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి సందర్భంగా బీహెచ్ఈఎల్ నుంచి శ్రీశైలంకు ప్రత్యేక బస్సు




హైదరాబాద్ : శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీశైలం గుడికి వెళ్లే భక్తుల కోసం టీజీఎస్ఆర్టీసీ (TGSRTC) బీహెచ్ఈఎల్ డిపో నుంచి ప్రత్యేక బస్సు నడవ నుంది. ఈ మేరకు డిపో మేనేజర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ బస్సు 94920 సర్వీస్ నెంబర్‌తో ఈ నెల 13న రాత్రి 10.30 గంటలకు డిపో నుంచి ప్రారంభమవుతుందని చెప్పారు. రామచంద్రాపురం, బీరంగూడ, అశోక్‌నగర్, లింగంపల్లి పోలీస్ స్టేషన్, గుల్మోహర్ పార్క్ ఐలండ్, హెచ్‌సీయూ డిపో, మసీద్ బండ, గచ్చబౌలి స్టేడియం, డీఎల్ఎఫ్, ఇందిరానగర్, గచ్చిబౌలి ఓఆర్ఆర్ జంక్షన్, ఓఆర్ఆర్ మీదుగా ఉదయం నాలుగున్నర గంటలకు శ్రీశైలం చేరుకుంటుందని పేర్కొన్నారు. ఈ సర్వీసు బుకింగ్ కోసం www.tgsrtcbus.in వెబ్ సైట్ లేదా ట్రావెల్ ఏజెంట్ ద్వారా బుక్‌చేసుకోవాలని సూచించారు. శ్రీశైలం వెళ్లేందుకు కాలనీలు, కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్ లలో కనీసం 30 మంది భక్తులు ఉంటే వారి వద్దకే బస్సు పంపించే సౌకర్యం కల్పించినట్లు మేనేజర్ తెలిపారు. ఈ సర్వీస్ విషయంలో ఏవైనా సలహాలు, సూచనలు, వివరాల కోసం కార్యాలయ పనివేళల్లో 9959226149 కు ఫోన్ చేయాలని సూచించారు.

## అభివద్ధి, సంక్షేమమే కాంగ్రేస్ ప్రభుత్వ లక్ష్యం

* **ఏయంసీ మాజీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, యువజన అద్యక్షుడు ప్రవీణ్**
* **కన్‌సాన్‌పల్లిలో అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులు ప్రారంభం**



అందోల్, ప్రజాస్ఫూర్తి : అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని జోగిపేట ఏయంసీ మాజీ డైరెక్టర్ శేరి వెంకట్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అద్యక్షుడు ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం అందోలు మండల పరిధిలోని కన్‌సాన్‌పల్లి గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులు, పేదింటి సొంతింటి కలను నెనవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్లు, మహిళ సంఘాలకు వడ్డీలేని రుణాలు, సన్నబియ్యం పింపిణీ, మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రూ.2లక్షల రుణమాఫీ, రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంపు, సన్న వడ్లకు రూ.500 బోనస్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే మరోవైపు అభివృద్ధి పనులను కూడా చేపడుతున్నారన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహా ఆద్వర్యంలో వేల కోట్ల నిధులతో అందోల్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపడుతున్నారన్నారు. ఉప సర్పంచ్ పెంటయ్య, నాయకులు మొరబోయిన క్రిష్ణ, ఏ. రమేశ్‌గౌడ్, సురేష్‌రావు, మాజీ ఎంపిటీసీ బాలయ్య, పిఆర్ ఏఈ క్రిష్ణ, కార్యదర్శి నాగరాజు, వార్డు సభ్యులు కలపల్లి లక్ష్మీ ప్రభు, వని రమాదేవి దుర్గేష్, నాయకులు నాగభూషణం, బాల్‌రాజ్, నజీర్, మణికంఠ, యాదయ్య, దుర్గయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి వ్యామోహంతో 'కన్నప్రేమ'కు సమాధి..

* **తండ్రిని హతమార్చిన కసాయి కొడుకు!**
* **రేగోడ్‌లో వెలుగుచూసిన ఘోరం: నిత్య వేధింపులే ప్రాణం తీశాయి**
* **బాధితుల వద్దకే 'ఖాకీల' భరోసా.. 'సిటిజన్ సెంట్రిక్ పోలీసింగ్'తో అండగా నిలిచిన వైనం**






రేగోడ్, (ప్రజాస్ఫూర్తి): కన్నతండ్రిని కంటికి రెప్పలా కాపాడాల్సిన కొడుకు.. ఆస్తి కోసం అసుర రూపం దాల్చాడు. విలాసాల కోసం, భూమి కోసం కనికరం లేకుండా కన్నతండ్రిని కొట్టి చంపిన అమానుష ఘటన మెదక్ జిల్లా రేగోడ్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. రక్తసంబంధం కంటే డబ్బే ముఖ్యం అనుకున్న ఒక పుత్రుడి ఉన్మాదం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకోగా, ఆ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది.పోలీసుల కథనం ప్రకారం ఘటన వివరాలు రేగోడ్ గ్రామానికి చెందిన అల్లమ్యెల్లిగడ్డ షకీర్ మియా (51), రిజ్వానా బేగం (48) దంపతుల కుమారుడు అల్లమ్యెల్లిగడ్డ మహమ్మద్ హుస్సేన్ (27) గత కొంతకాలంగా జులాయిగా తిరుగుతున్నాడు. పదో తరగతి వరకు చదివి ప్రస్తుతం ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్న హుస్సేన్, విలాసవంతమైన జీవితానికి అలవాటు పడ్డాడు. తనకు కొత్త మోటార్ సైకిల్ కొనివ్వాలని, ఉన్న భూమిని అమ్మి నగదు ఇవ్వాలని గత ఏడాది కాలంగా తండ్రి షకీర్ మియాను వేధిస్తున్నాడు. డబ్బు ఇవ్వకుంటే తల్లిదండ్రులను చంపుతానని నిత్యం బెదిరింపులకు పాల్పడేవాడు.నెల రోజుల క్రితం తండ్రిని కాపాడబోయిన తల్లి రిజ్వానా బేగంపై కూడా దాడి చేయగా ఆమె తలకు గాయమైంది. కొడుకు ప్రవర్తనతో భీతిల్లిన తల్లి, రాత్రి వేళల్లో కుమార్తె ఇంటికి వెళ్లి తలదాచుకుంటోంది. ఫిబ్రవరి 5వ తేదీ రాత్రి కూడా అదే జరిగింది. కూరగాయలు అమ్ముకుని ఇంటికి వచ్చి నిద్రపోతున్న తండ్రి షకీర్ మియాతో హుస్సేన్ మరోసారి గొడవకు దిగాడు. గొడవ ముదరడంతో తండ్రిని బలవంతంగా ఇంటి బయటకు లాక్కొచ్చి, సీసీ రోడ్డుపై తలను బలంగా కొట్టి హతమార్చాడు.

* **మానవ హక్కుల ఉల్లంఘన - నైతిక విలువల పతనం**

జీవించే ప్రాథమిక హక్కును కాలరాస్తూ, కన్నతండ్రిని చంపడం సామాజిక విలువల పతనానికి పరాకాష్ట. వృద్ధాప్యంలో తల్లిదండ్రులకు ఆసరాగా ఉండాల్సిన సంతానమే హంతకులుగా మారుతుండటం మానవ హక్కుల ఉల్లంఘనగానే కాకుండా, సమాజం ఆలోచించాల్సిన తీవ్ర అంశంగా సామాజికవేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

* **పోలీసుల మానవీయ కోణం - ఇంటి వద్దకే న్యాయం**

ఈ విపత్కర పరిస్థితుల్లో పోలీసులు స్పందించిన తీరు బాధితులకు ఊరటనిచ్చింది. సీఐడీ నూతనంగా ప్రవేశపెట్టిన 'సిటిజన్ సెంట్రిక్ పోలీసింగ్' విధానాన్ని అమలు చేస్తూ, బాధితులను స్టేషన్‌కు పిలవకుండా పోలీసులే వారి గడప వద్దకు వెళ్లారు. సీఐపీ రేణుక రెడ్డి, ఎస్ఐ పోచయ్య స్వయంగా బాధితురాలి నివాసానికి వెళ్లి ఆమెను ఓదార్చారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న తల్లి రిజ్వానా బేగం నుండి ఆమె నివాసం వద్దే రాతపూర్వక ఫిర్యాదును స్వీకరించి, బాధితులకు కొండంత అండగా నిలిచారు. పోలీసుల ఈ సానుకూల ధోరణి వల్ల బాధితులు భయం లేకుండా తమ గోడును వివరించగలిగారు. ప్రస్తుతం నిందితుడు మహమ్మద్ హుస్సేన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తును ముమ్మరం చేసినట్లు పోలీసులు తెలిపారు.



## ఆదరించి గెలిపించండి.. అభివృద్ధికి బాటలు వేసుకోండి

: **కొండూరు ధర్మేందర్ గౌడ్ కు మద్దతుగా ప్రచారం**
* **చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: కాంగ్రెస్ పార్టీ 5వ వార్డు అభ్యర్థి కొండూరు ధర్మేందర్ గౌడ్ ను ఆదరించి గెలిపించి.. వార్డు అభివృద్ధికి బాటలు వేసుకోవాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ పరిధి తంగడపల్లి గ్రామం 5వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కొండూరు ధర్మేందర్ గౌడ్ కు మద్దతుగా శుక్రవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి కొండూరు ధర్మేందర్ తో కలిసి ఇంటింటికి తిరుగుతూ వృద్ధులు, మహిళలకు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారంలో ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ యువ నాయకుడు ధర్మేందర్ గౌడ్ కు వార్డు ప్రజలు ఆదరించి అవకాశం కల్పించాలని కోరారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాడని హామీ ఇచ్చారు. అధికార పార్టీ కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలోకి దిగిన ధర్మేందర్ గౌడ్ ను గెలిపించుకొని, వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ లా కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

హైదరాబాద్ : ఉస్మానియా యూనివర్సిటీ (Osmania University) పరిధిలోని అన్ని లా కోర్సుల పరీక్షా (OU Law Exams) తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మూడేళ్ల ఎల్ఎల్బీ, మూడేళ్ల ఎల్ఎల్బీ ఆనర్స్, ఐదేళ్ల బీఏ ఎల్ఎల్బీ, ఐదేళ్ల బీబీఏ ఎల్ఎల్బీ, ఐదేళ్ల బీకామ్ ఎల్ఎల్బీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈ నెల 17వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

## ఇగ్నైట్ కళాశాలలో ప్రవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ కు అవగాహన సదస్సు




కూకట్ పల్లి, ప్రజాస్ఫూర్తి : కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్ బీ కాలనీలోని ఇగ్నైట్ కళాశాలలో శుక్రవారం కూకట్ పల్లి మండల ట్రస్మా ఆధ్వర్యంలో ప్రవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ట్రస్మా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్, అప్స రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ రావు, అప్స రాష్ట్ర అడ్వైజరీ కమిటీ మెంబర్ రాము, ప్రకాశం జిల్లా అధ్యక్షుడు హరిబాబు లు పాల్గొని అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో విద్య పరంగా ప్రభుత్వం జీవోలపై అవగాహన కల్పించారు. ఏ సమస్యలు ఉన్న కలిసి పరిష్కరించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా కూకట్ పల్లి అధ్యక్షులు జె.కమలాకర్ రావు, కె.రవిబాబు, ఎం.సుబ్రమణ్యం, వి.రామకృష్ణ రావు, డి.శ్రీనివాసులు, ట్రస్మా కూకట్ పల్లి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పవన్‌ను తెలంగాణ సమాజం.. ఉద్యమ వ్యతిరేకిగానే చూస్తుంది!

* **తెలంగాణ ద్రోహులకు బీజేపీ కొమ్ముకాస్తోంది**
* **ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యఖ్యలు చేసిన వారిని ప్రజలు ఆమోదించరు**
* **పవన్ కల్యాణ్, బీజేపీ పార్టీలపై పొన్నం ప్రభాకర్ ఫైర్**



హైదరాబాద్ : కొండగట్టుకు వచ్చి పూజలు చేసినా.. అభివృద్ధి మాటలు చెప్పినా తెలంగాణ సమాజం జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్‌ని ఎప్పటికీ ఉద్యమ వ్యతిరేకిగానే చూస్తుందని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. కరీంనగర్ జిల్లా హుస్నాబాద్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీతో బీజేపీ పొత్తు పెట్టుకోవడంపై ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ అస్తిత్వాన్ని, ఉద్యమ స్ఫూర్తిని కించపరిచే శక్తులతో బీజేపీ పొత్తు పెట్టుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పాటును వేర్పాటువాదంగా అభివర్ణించిన, కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోవడానికి తెలంగాణ దిష్టి తగిలిందన్న పవన్ కల్యాణ్‌తో పొత్తు పెట్టుకోవడంపై బీజేపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రెండేళ్లుగా బడ్జెట్‌లో తెలంగాణకు రూపాయి కూడా ఇవ్వని కేంద్ర ప్రభుత్వం, ప్రస్తుతం తెలంగాణ ద్రోహులకు కొమ్ముకాస్తోందని విమర్శించారు. ఈ కుట్రను మేధావులు, ఉద్యమకారులు గుర్తించాలన్నారు. ఫెడరల్ వ్యవస్థలో ఎవరైనా ఎక్కడికైనా వెళ్లవచ్చన్న మంత్రి.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు చేసిన వారిని రాష్ట్ర ప్రజల ఆమోదించరని స్పష్టం చేశారు. త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాలంటే అధికార పార్టీ పాలకవర్గంలో ఉండాలన్నారు. హుస్నాబాద్‌లోని 20 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. పట్టణం పెరిగితేనే ఉపాధికి అవకాశాలుంటాయని.. హుస్నాబాద్‌ను పెద్ద నగరంగా తీర్చిదిద్దే కార్యాచరణతో ముందుకు సాగుతున్నామన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుతో విద్యా, వైద్య, పారిశ్రామిక రంగాల్లో ప్రత్యేక అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్ పథకాలను చూసి ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

# ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారం.. సుప్రీంకోర్టులో విచారణ 3 వారాలకు వాయిదా

దిల్లీ: తెలంగాణకు చెందిన ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. గత విచారణ తర్వాత జరిగిన పరిణామాలను సుప్రీంకోర్టుకు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వివరించారు. స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టుకు తెలిపారు. ఇప్పటికే 8 మంది ఎమ్మెల్యేలపై స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని అత్యున్నత న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు.

**స్పష్టమైన ఆధారాలున్నా..**

బీఆర్ఎస్ తరఫున న్యాయవాది మోహిత్‌రావు తన వాదనలు వినిపించారు. మిగిలిన రెండు కేసుల్లోనూ స్పష్టమైన ఆధారాలు ఉన్నాయన్నారు. వారిని విచారించడానికి ఏమీ లేదని తెలిపారు. ఒకరు బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్ తరఫున ఎంపీగా పోటీ చేశారని, మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కుమార్తె కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేశారని వాదించారు. బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఎమ్మెల్యే కాంగ్రెస్‌కు ప్రచారం చేశారని వివరించారు. ఇప్పుడేమో అందరూ తాము బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లు చెబుతున్నారని పేర్కొన్నారు.

**మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో..**

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్నాయని.. ఈ పిటిషన్లపై విచారణకు మార్చి మధ్య వరకు సమయం ఇవ్వాలని అభిషేక్ సింఘ్వీ కోరారు. దీనికి బీఆర్ఎస్ తరఫు న్యాయవాది మోహిత్‌రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. తొలుత నాలుగు వారాల్లో విచారణను పూర్తి చేస్తామని చెప్పి ఇప్పుడు మళ్లీ సాకులు చెబుతున్నారని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరువురి వాదనలు విన్న ధర్మాసనం మూడు



వారాల సమయం మాత్రమే ఇస్తూ విచారణను వాయిదా వేసింది. గతంలో ఇచ్చిన ఆదేశాలను స్పీకర్ పాటిస్తారని ఆశిస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. మూడు వారాల తర్వాత మళ్లీ విచారణ చేపడతామని పేర్కొంది. స్పీకర్ పాటించని పక్షంలో అప్పుడే ధిక్కరణ చర్యలపై ఆలోచిస్తామని వెల్లడించింది.



# గడ్చిరోలిలో భారీ ఎన్‌కౌంటర్..

## కామారెడ్డికి చెందిన మావోయిస్టు ప్రభాకర్ మృతి

చర్ల: మహారాష్ట్రలోని గడ్చిరోలిలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. భమ్రాగడ్ తాలూకా ఫడేవా అటవీప్రాంతంలో గురువారం నుంచి భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య కాల్పులు జరుగుతున్నాయి. నిన్న ముగ్గురు మావోయిస్టులు మృతి చెందగా, ఇవాళ మరో నలుగురి మృతదేహాలను గుర్తించారు. మృతుల్లో గడ్చిరోలి డివిజన్ కమిటీ ముఖ్య నేత ప్రభాకర్ ఉన్నట్టు గుర్తించారు. అతడి స్వస్థలం తెలంగాణలోని కామారెడ్డి. మావోయిస్టు ప్రభాకర్‌పై రూ.50లక్షల రివార్డు ఉందని పోలీసులు వెల్లడించారు. ఎదురుకాల్పుల్లో ఒక పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి ఒక ఏకే47 రైఫిల్‌తో సహా పలు ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# రేవంత్ రెడ్డి ట్రాప్‌లో పడకండి.. కేటీఆర్ పిలుపు

హైదరాబాద్: కేవలం ప్రభుత్వ వైఫల్యాలను.. హామీల అమలును కప్పిపుచ్చుకోవడానికి కీలకమైన మున్సిపల్ ఎన్నికల వేళ సీఎం రేవంత్‌రెడ్డి తిట్ల దండకం అందుకున్నారని, ఆయన తిట్ల ట్రాప్‌లో పడొద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సమాజానికి, కార్యకర్తలకు 'ఎక్స్'లో పిలుపునిచ్చారు. తెలంగాణ గడ్డపై ప్రస్తుతం ఒక వికృతమైన రాజకీయ క్రీడ నడుస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటంతో, ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించి స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన నాయకుడు కేసీఆర్ అని, ఒక తండ్రిలా ఈ రాష్ట్రాన్ని అక్కున చేర్చుకుని, పడావు పడ్డ తెలంగాణను ప్రగతి బాటలో నడిపించిన మహోన్నత శిల్పి అని కొనియాడారు. కేసీఆర్ ఎప్పుడూ బిరుదుల కోసం, సన్మానాల కోసం పాకులాడలేదని.. ప్రజల శ్రేయస్సు, సంక్షేమమే ఆయనకు నిజమైన సత్కారమని స్పష్టం చేశారు. అధికార గర్వంతో రేవంత్ రెడ్డి కేసీఆర్ వ్యక్తిత్వం మీద విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. ఇది కేవలం ఒక వ్యక్తి మీద జరుగుతున్న దాడి కాదని, తెలంగాణ ఉద్యమ చరిత్ర మీద జరుగుతున్న దాడి అని పేర్కొన్నారు. రేవంత్ పన్నుతున్న తిట్ల ట్రాప్‌లో పార్టీ శ్రేణులు ఎవరూ పడకూడదని సూచించారు. వార్డుల్లోని మౌలిక వసతులు, రోడ్లు, డ్రైనేజీ, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీదనే చర్చ పెట్టాలని.. రేవంత్ తన బూతు పురాణంతో అసలు చర్చను పక్కదోవ పట్టిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజల కన్నీటిని తుడిచే దిశగా పోరాటం సాగాలని, అబద్ధపు ఆరు



గ్యారంటీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు.

# ఆయనకు టికెట్ ఎందుకు ఇచ్చిందో

# బీఆర్ఎస్ సమాధానం చెప్పాలి: కవిత డిమాండ్

హైదరాబాద్: బీసీల నోటికాడి ముద్దను గుంజుకున్న బుట్టంగారి మాధవరెడ్డికి బీఆర్ఎస్ టికెట్ ఎలా ఇచ్చిందో ప్రజలకు ఆ పార్టీ సమాధానం చెప్పాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శుక్రవారం జాగృతి భవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ పిటిషన్ వేసిన వ్యక్తి మాధవరెడ్డి అని.. ఆయనకు టికెట్ ఇవ్వటంతో బీసీ రిజర్వేషన్లకు తాము వ్యతిరేకమని బీఆర్ఎస్ రాజముద్రతో చెప్పినట్లైందని పేర్కొన్నారు. బీసీలకు విద్య, ఉపాధి, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం జాగృతి సహా బీసీ సంఘాలన్నీ పోరాటం చేస్తున్నాయని.. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 42 శాతం రిజర్వేషన్ల బిల్లు వచ్చేలా చేశామని చెప్పారు. కానీ.. మాధవరెడ్డి సహా మరొక వ్యక్తి దీనిపై పిటిషన్ వేశారని తెలిపారు. అంటే ఈ కేసును బీఆర్ఎస్ వేయించిందా? బీసీల రిజర్వేషన్లకు బీఆర్ఎస్ వ్యతిరేకమా? స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ మాధవరెడ్డి అనే వ్యక్తి హరీశ్‌రావుకు దగ్గర అని.. హరీశ్ ఆయనను తప్పుదోవ పట్టించి కేసు వేయించారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ బీసీల విషయంలో చిత్తశుద్ధితో లేదన్నారు.




పార్టీ పరంగానూ వాళ్లు ఏనాడూ మీటింగులు పెట్టలేదని.. బీసీ ప్రజాప్రతినిధుల ఫోరమ్ పేరుతో మాత్రమే పెట్టారని తెలిపారు. జనగణన విషయంలోనూ ముందు కన్‌ఫ్యూజ్ చేశారని.. తర్వాత మళ్లీ జనగణన చేయాలంటూ డిమాండ్ చేశారని అన్నారు. అందుకే బీసీలంతా బీఆర్ఎస్ పార్టీ వైఖరిని గమనించాలని కోరారు.

**12న ఆత్మగౌరవ సభ**

ఈ నెల 12న తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ పెడుతున్నామని.. ఆర్టీసీ కళ్యాణ మండపంలో జరిగే ఈ సభకు పెద్ద ఎత్తున ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలు, తెలంగాణ వాదులు హాజరుకావాలని కవిత కోరారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయని.. కానీ పార్టీలు ఎలా వ్యవహరిస్తున్నాయన్నది ప్రజలు గమనించాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజలను ఎలా మోసం చేశాయో చూశామని.. బీజేపీ గురించి మాట్లాడుకోవటం వృథా అని తెలిపారు. ప్రజలకు మంచి చేద్దామన్న ఉద్దేశంతో తాము సింహం గుర్తుపై పోటీ చేస్తున్నామని.. తమలాగే ప్రశ్నించే సీపీఎం, న్యూడెమోక్రసీ సహా స్వతంత్ర అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అలాగే.. ఉద్యమంలో మనందరికీ ఒక పేజీ ఉంటే కేసీఆర్‌కు పుస్తకమే ఉంటుందని.. ఆయన చరిత్రను ఎవరూ చెరిపేయలేరని అన్నారు. రేవంత్‌కు సైతం చరిత్ర ఉంటుందని.. కానీ అది మంచి చరిత్రనా కాదా అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో మర్యాదపూర్వకమైన రాజకీయాలు ఉండాలని తాను కోరుకుంటున్నానని.. విమర్శలు చేసేప్పుడు ఒక లైన్ ఉంటుందని.. కానీ సీఎం అన్ని లైన్లు దాటి విమర్శలు చేశారని పేర్కొన్నారు. ఒక జాతిని విమర్శించటం ఎవరూ హర్షించరన్నారు. అలాగే.. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రణీత్‌రావు అనే చిన్న చేపను పట్టుకొని పెద్ద చేపలను వదిలేసే ప్రయత్నం జరుగుతున్నట్లు అనిపిస్తున్నదని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసును టీవీ సీరియల్ మాదిరిగా సాగదీస్తున్నారని.. ఎప్పుడు తుది దశకు తెస్తారో చెప్పాలన్నారు.



## తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలు..

# 336 వార్డుల్లో జనసేన పోటీ

హైదరాబాద్: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో 336 వార్డుల్లో పోటీ చేస్తున్నట్లు జనసేన (Janasena) ప్రకటించింది. నిజామాబాద్‌లో 48, మహబూబ్‌నగర్‌లో 44, కొత్తగూడెంలో 22, మహబూబాబాద్‌లో 5, రంగారెడ్డిలో 21, మెదక్‌లో 18, ఖమ్మంలో 17, కరీంనగర్‌లో 56, వరంగల్‌లో 20, ఆదిలాబాద్‌లో 39, నల్గొండలో 46 వార్డుల్లో తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్నట్టు వెల్లడించింది. జనసేన అభ్యర్థులు గాజు గ్లాస్ గుర్తుపై పోటీ చేస్తున్నట్లు వెల్లడించింది. నామినేషన్లను రిటర్నింగ్ అధికారులు ఆమోదించినట్టు పేర్కొంది. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి.. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో సమావేశమై తెలంగాణలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని కోరారు. అయితే, పవన్ పర్యటనపై ఇంకా స్పష్టత రాలేదు.

# టీజీ ఐసెట్ 2026 నోటిఫికేషన్ విడుదల..

## ఈ నెలలో దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం

హైదరాబాద్: రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ కళాశాలల్లో 2026 27 విద్యా సంవత్సరానికి గానూ ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే తెలంగాణ స్టేట్ ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీ ఐసెట్ 2026) నోటిఫికేషన్ విడుదలైంది. శుక్రవారం మహాత్మా గాంధీ వర్సిటీ వైస్ ఛాన్సలర్, టీజీ ఐసెట్ చైర్మన్ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, కన్వీనర్ ప్రొఫెసర్ అలువాల రవి కలిసి ఈ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ఈ పరీక్షకు సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 12న ప్రారంభం కానుంది. ఆలస్య రుసుము లేకుండా మార్చి 16 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఐసెట్ పరీక్ష మే 13, 14 తేదీల్లో జరగనున్నాయి. పరీక్షను ప్రతిరోజూ రెండు సెషన్లలో కంప్యూటర్ ఆధారిత పరీక్షగా (సీబీటీ) నిర్వహిస్తారు. ఉదయం సెషన్ 10 నుండి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్ 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్నాయి. రిజిస్ట్రేషన్ ఫీజు ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ. 550, ఇతర అభ్యర్థులకు రూ. 750గా నిర్ణయించారు.



అభ్యర్థులు ఈ ఫీజును టీజీ ఆన్‌లైన్ సెంటర్లు, డెబిట్/క్రెడిట్ కార్డులు లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లించవచ్చు. అభ్యర్థులు పూర్తి వివరాలు, ఆన్‌లైన్ దరఖాస్తు కోసం https://icet.tgche.ac.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని కన్వీనర్ సూచించారు. దరఖాస్తుదారులు ప్రవేశ సమయంలో ప్రభుత్వం నిర్దేశించిన అర్హత ప్రమాణాలను కలిగి ఉండాలని స్పష్టం చేశారు.



# విదేశాలకు పారిపోవచ్చు..

## ఐబొమ్మ రవికి బెయిల్ ఇవ్వొద్దు: పీపీ

హైదరాబాద్: ఐబొమ్మ రవి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. మూడు నెలల నుంచి రవి జైలులోనే ఉన్నారని, ఇప్పటికే విచారణ కూడా పూర్తయిందని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. విచారణకు సహకరించడానికి ఇమంది రవి సిద్ధంగా ఉన్నారని, బెయిల్ మంజూరు చేయాలని కోరారు. రవికి కరేబియన్ దీవుల పౌరసత్వం ఉందని.. బెయిల్ ఇస్తే అక్కడి వెళ్లిపోయే అవకాశం ఉందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్ రావు వాదించారు. ఐబొమ్మ వెబ్‌సైట్‌కు సంబంధించి ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి ఇప్పటికీ ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయని.. పోలీసులు వాటిపై దర్యాప్తు చేయాల్సి ఉందని పీపీ తెలిపారు. పోలీసులు.. పిటిషనర్ పాస్‌పోర్టును ఇప్పటికే సీజ్ చేశారని, ఈ తరుణంలో ఆయన ఎలా విదేశాలకు పారిపోతాడని రవి తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇమంది రవి పాస్‌పోర్టు సీజ్ చేశారో లేదో తెలపాలంటూ పీపీని ఆదేశించిన హైకోర్టు.. తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది.

# రాష్ట్రంలో పేపర్ లెస్ పాలన.. 'ఈఆఫీస్' అప్లికేషన్ ప్రారంభం

**: సీవీ. ఆనంద్ కీలక వ్యాఖ్యలు**



హైదరాబాద్: 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌లో భాగంగా రాష్ట్రంలో కాగిత రహిత (పేపర్ లెస్) పాలనను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సీవీ. ఆనంద్ తెలిపారు. హైదరాబాద్ లక్డీకాపుల్ లోని ప్రాసిక్యూషన్ డైరెక్టరేట్‌ను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా డైరెక్టరేట్‌లో నూతనంగా ప్రవేశపెట్టిన 'ఈఆఫీస్' అప్లికేషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈఆఫీస్ విధానం ద్వారా ఫైళ్ల సత్వర పరిష్కారం సాధ్యమవుతుందని, పరిపాలనలో జవాబుదారీతనం పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ విభాగంలో ఈ విధానాన్ని విజయవంతంగా అమలు చేసిన డైరెక్టర్‌ను, సిబ్బందిని ఆయన అభినందించారు. అనంతరం, ప్రాసిక్యూషన్ విభాగం కోసం రూపొందించిన ఫేస్ రికగ్నైజేషన్ అటెండెన్స్ నిర్వహణ వ్యవస్థ'ను ప్రారంభించారు. ఈ డిజిటల్ విధానం వల్ల సిబ్బంది హాజరులో క్రమశిక్షణ, పారదర్శకత పెరుగుతుందని ఆయన తెలిపారు. ప్రాసిక్యూషన్ డైరెక్టరేట్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో సి.వి. ఆనంద్ కీలక సూచనలు చేశారు. దేశంలో అమలులోకి వచ్చిన కొత్త క్రిమినల్ చట్టాల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ చట్టాల అమలుకు సంబంధించి సర్క్యులర్లు, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్, ప్రభుత్వ ఉత్తర్వుల రూపకల్పనలో ప్రాసిక్యూటర్ల బృందం చేసిన కృషిని ఆయన ప్రశంసించారు. కొత్త చట్టాల సమర్థవంతమైన అమలుకు తీసుకోవాల్సిన మరిన్ని చర్యలపై దిశానిర్దేశం చేశారు. డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఎస్. సాంబశివ రెడ్డి విభాగం పనితీరు, సాధించిన విజయాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. శాఖాపరమైన కొన్ని పెండింగ్ అంశాలను ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు.

# వారిని చిక్కుకుపోయిన భారతీయులుగా పరిగణించడం లేదు : జైశంకర్

ఇరాన్ : ఇరాన్‌లో పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నామని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. భారతీయ విద్యార్థులకు ఎప్పటికప్పుడు అడ్వైజరీలు జారీ చేస్తున్నామని, వారితో టచ్‌లో ఉన్నామని అన్నారు. ఈ మేరకు పార్లమెంట్‌కు ఆయన వివరాలు వెల్లడించారు. "టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం ఇరాన్‌లో ఉన్న మన విద్యార్థులు సహా పౌరులతో నిరంతరం టచ్‌లో ఉంటూ.. ఎప్పటికప్పుడు అడ్వైజరీలు జారీ చేస్తోంది. అవసరమైన సమయాల్లో సలహాలు ఇవ్వడంతోపాటు తగు సాయం అందిస్తోంది. ఇరాన్ గగనతలం తెరిచే ఉండటం, ఇరు దేశాల మధ్య విమాన సర్వీసులు నడుస్తున్నందున అక్కడున్న



భారతీయులను చిక్కుకుపోయిన వారిగా పరిగణించడం లేదు. అందుకే ప్రత్యేకంగా తరలింపు ప్రక్రియ చేపట్టలేదు. ఇరాన్‌లో పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నాం" అని జైశంకర్ పేర్కొన్నారు. ఇరాన్‌లోని 16 రాష్ట్రాల్లో ప్రస్తుతం తొమ్మిది నుంచి 10వేల మంది భారతీయులు ఉన్నారని జైశంకర్ వెల్లడించారు. వీరిలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉండగా.. కార్మికులు, యాత్రికులు, పర్యటకులు, వ్యాపారవేత్తలు సహా పలువురు నావికులు ఉన్నారని చెప్పారు. గగనతలం తెరిచే ఉన్నందున.. స్వదేశానికి రావాలని అనుకునే భారతీయులు వాణిజ్య విమానాలు సహా అందుబాటులో ఉన్న మార్గాలను ఉపయోగించుకోవాలన్నారు.



## మద్యం లేకుండా పెళ్లి జరిపితే.. రూ.51వేల నజరానా

డోయీవాలా: వివాహాలతోపాటు ఇతర వేడుకల్లో మద్యం సేవించే ధోరణి పెరుగుతున్న విషయం తెలిసిందే. ఈ అలవాటు యువతపై చెడు ప్రభావం చూపడంతోపాటు పేద కుటుంబాలకు భారంగా మారుతోందనే వాదన ఉంది. ఈ నేపథ్యంలో వివాహాల్లో మద్యం వినియోగం కట్టడి చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టిన ఉత్తరాఖండ్‌లోని ఓ గ్రామ సర్పంచ్.. మద్యం పంపిణీ చేయని కుటుంబాలకు నగదు బహుమతి ఇచ్చే కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. డోయీవాలా నియోజకవర్గంలోని గడుల్ గ్రామ సర్పంచ్ స్వీటీ రావత్.. మద్యం పంపిణీ లేకుండా వివాహం జరిపించే కుటుంబానికి రూ.51వేల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. ఈ నిబంధన పాటించిన రెండు కుటుంబాలకు ఇప్పటికే ఆమె నగదు అందజేయడం గమనార్హం. శుభకార్యాల్లో మద్యం పంపిణీతో చాలా డబ్బు వృథాగా ఖర్చవుతోందని, యువత మద్యానికి బానిస అయ్యేందుకు ఇది కారణమవుతోందని స్వీటీ పేర్కొన్నారు. ఈ ధోరణికి అడ్డుకట్ట వేసేందుకు తనవంతు ప్రయత్నం చేస్తున్నానని, ప్రజల నుంచి మద్దతు లభిస్తోందన్నారు. ఆమె ప్రయత్నాన్ని స్థానిక జిల్లా కలెక్టర్ సహా పలువురు ప్రశంసించారు. గతంలో ఇక్కడి తెహ్రి జిల్లాలో ఇటువంటి ప్రయత్నమే జరిగింది. దేవ్‌ప్రయాగ్ గ్రామంలో వివాహ వేడుకను మద్యం లేకుండా నిర్వహిస్తే.. వధువుకు రూ.10వేల నగదు బహుమతి ఇస్తామని స్థానిక పోలీసులు ప్రకటించారు. అంతేకాదు ఈ డబ్బును స్థానిక పోలీసులు విరాళంగా తలా కొంత జమ చేసి ఇవ్వడం గమనార్హం.



## కెనడాలో హింసాత్మక ఘటనలు.. ఏడేళ్లలో 17 మంది భారత విద్యార్థులు మృతి

ఢిల్లీ : విదేశాల్లో చోటుచేసుకున్న హింసాత్మక దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన భారతీయ విద్యార్థులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక విషయం వెల్లడించింది. గడిచిన ఏడేళ్లలో (20182025 మధ్య కాలంలో) కెనడాలో అత్యధికంగా 17 మంది భారతీయ విద్యార్థులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపింది. అమెరికాలో తొమ్మిది, ఆస్ట్రేలియాలో ముగ్గురు, కిర్గిజిస్థాన్‌లో ఇద్దరు, బ్రిటన్, చైనా, డెన్మార్క్, జర్మనీ, గ్రెనడాలలో ఒకరు చొప్పున ప్రాణాలు కోల్పోయినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. విదేశాల్లో భారతీయ విద్యార్థులపై హింసాత్మక ఘటనలు పెరుగుతున్న విషయంపై ప్రభుత్వానికి అవగాహన ఉందా? వీటిపై సకాలంలో దర్యాప్తు జరుగుతోందా? అని ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అడిగిన ప్రశ్నకు విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ ఈ మేరకు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. విదేశాల్లోని భారతీయ విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, వారిపై జరిగే దాడులు.. హింసాత్మక ఘటనలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని చెప్పారు.

## వృద్ధ తల్లిదండ్రులను చూసుకోవడానికి ఉద్యోగులకు సెలవులివ్వాలి: ఎంపీ సుమిత్ర బల్మీక్

ఢిల్లీ: 60 ఏళ్లు పైబడిన తల్లిదండ్రులను చూసుకోవటానికి ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులకు 45 రోజులు సెలవులివ్వాలని ఉత్తర్‌ప్రదేశ్ ఎంపీ సుమిత్ర బల్మీక్ కేంద్రాన్ని కోరారు. రాజ్యసభ జీరో అవర్‌లో ఆమె ఈ విషయంపై ప్రస్తావించారు. తమ ప్రభుత్వం మహిళలు, యువతీ, యువకుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందన్నారు. 2026లో భారత్ అత్యధిక యువశక్తి కలిగి ఉన్నప్పటికీ, వృద్ధుల సంఖ్య 14.09 కోట్లకు చేరిందన్నారు. 2036 నాటికి ఈ సంఖ్య 23 కోట్లకు మించిపోతుందన్నారు. త్వరలో ప్రతి ముగ్గురు భారతీయులలో ఒకరు వృద్ధులుంటారని పేర్కొన్నారు. వేగవంతమైన పట్టణీకరణ, ఉద్యోగ అవకాశాలతో కోట్ల మంది యువతీయువకులు తల్లిదండ్రులను, ఇంటిని వదిలివెళ్తున్నట్లు తెలిపారు. "ప్రతి ఇంట్లో



పెద్దవారికి వైద్య సహాయం అవసరముంటుంది. వారిని దగ్గరుండి కూతురో, కొడుకో చూసుకోవాల్సిన అవసరం ఏర్పడుతుంది. వృత్తి బాధ్యతలలో తరచూ సెలవు తీసుకునే పరిస్థితి ఉండదని ఆమె తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో 60 ఏళ్లు పైబడిన వృద్ధ తల్లిదండ్రులను చూసుకోవటానికి ఉద్యోగులకు 45 రోజులు సెలవులు మంజూరు చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాను" అన్నారు.

## ఇష్టం లేకుండా గర్భం కొనసాగించాలని మహిళను ఒత్తిడి చేయలేం: సుప్రీంకోర్టు

ఢిల్లీ : అవాంఛిత గర్భధారణకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇష్టం లేకుండా గర్భం కొనసాగించాలని ఏ మహిళను ఒత్తిడి చేయలేమని స్పష్టం చేసింది. మైనర్‌గా ఉన్నప్పుడు గర్భవతి అయిన ఓ అమ్మాయి 30 వారాల గర్భాన్ని వైద్యపరంగా తొలగించేందుకు అనుమతినిస్తూ కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఆమె కేసులో గర్భవిచ్ఛిత్తికి నిరాకరిస్తూ బాంబే హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఆదేశాలను సుప్రీం ధర్మాసనం తాజాగా పక్కనపెట్టింది. మహారాష్ట్రకు చెందిన ఓ మైనర్ అమ్మాయి.. స్నేహితుడితో సంబంధం కారణంగా కొన్ని నెలల క్రితం గర్భం దాల్చింది. అప్పుడు ఆమె వయసు 17ఏళ్లు కాగా.. ప్రస్తుతం ఆమె వయసు 18 సంవత్సరాల నాలుగు నెలలు. ఇప్పుడు ఆమె 30 వారాల గర్భిణి. ఈ క్రమంలో గర్భవిచ్ఛిత్తి కోసం అమ్మాయి తొలుత బాంబే హైకోర్టును



ఆశ్రయించగా.. తొలగింపు నిబంధనల (మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం) ప్రకారం గడువు మించిపోవడంతో కోర్టు అందుకు నిరాకరించింది. అనంతరం ఈ అంశం సుప్రీం కోర్టుకు చేరింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన సుప్రీం ధర్మాసనం విచారణ చేపట్టింది. గర్భిణీ నిర్ణయానికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని, ముఖ్యంగా గర్భధారణ కొనసాగింపుపై అయిష్టత వ్యక్తం చేసిన పరిస్థితుల్లో ఆమె స్వేచ్ఛకు వదలివేయాలని సూచించింది. అయితే, ఈ కేసులో పిండం కూడా ఒక ప్రాణమే అయినప్పటికీ.. మరో మార్గం లేదని పేర్కొంది. ఎంటీపీ చట్టం ప్రకారం గడువు ముగిసినప్పటికీ గర్భవిచ్ఛిత్తి జరుగుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయని సుప్రీం ధర్మాసనం గుర్తుచేసింది. ఇటువంటి సందర్భాల్లో బాధితులు ఎక్కడికి వెళ్తారనే ప్రశ్నను ధర్మాసనం లేవనెత్తింది. నకిలీ, అనధికార వైద్యుల వద్దకు వెళ్తారని.. అది మరింత ప్రమాదకరమని అభిప్రాయపడింది. ఈ కేసులో గర్భవిచ్ఛిత్తికి అనుమతించినా అమ్మాయికి ఎటువంటి ప్రమాదం ఉండదని వైద్యులు ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకొన్న ధర్మాసనం తీర్పు వెలువరించింది.

## రూ.930 కోట్ల స్కామ్..! నకిలీ ఖాతాల ముఠా గుట్టురట్టు

గాంధీనగర్: నకిలీ ఖాతాలతో భారీ స్థాయిలో సైబర్ నేరాలకు పాల్పడుతున్న ఓ ముఠాను గుజరాత్ పోలీసులు పట్టుకున్నారు. వీటిద్వారా దేశ వ్యాప్తంగా దాదాపు రూ.930 కోట్ల విలువైన మోసాలకు పాల్పడినట్లు అంచనా వేస్తున్నారు. గిర్ సోమ్‌నాథ్ జిల్లాలోని వెరావల్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తోన్న ఈ గ్యాంగ్‌కు.. దాదాపు 28 రాష్ట్రాల్లో నమోదైన వందలాది సైబర్ మోసం కేసులతో సంబంధం ఉన్నట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ కేసుకు సంబంధించి ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. రాష్ట్రంలోని ఓ ప్రైవేటు బ్యాంకులో 26 సేవింగ్స్ ఖాతాలతోపాటు 54 కరెంట్ అకౌంట్లను (మొత్తం 80 ఖాతాలు) ఈ ముఠా తెరిచినట్లు దర్యాప్తులో తేలింది. సైబర్ మోసాలతో ఈ ఖాతాల్లో చేరే భారీ మొత్తాన్ని ఇతర అకౌంట్లకు బదిలీ చేస్తున్నట్లు వెల్లడైంది. అనేక ఫారెక్స్ కార్డులను ఉపయోగించినట్లు సమాచారం.




అనేకసార్లు విదేశీ పర్యటనలు చేసిన ఈ నిందితులు.. దుబాయ్‌కు 25 నుంచి 30 సార్లు వెళ్లివచ్చినట్లు పోలీసులు గుర్తించారు. మొత్తంగా దేశవ్యాప్తంగా 1534 సైబర్ క్రైమ్ కేసుల్లో ఈ ముఠాకు సంబంధం ఉన్నట్లు దర్యాప్తు అధికారులు అంచనా వేస్తున్నారు.

## 800 మంది.. మిస్సింగ్ వార్తలు.. స్పందించిన ఢిల్లీ పోలీసులు


ఢిల్లీ : ఢిల్లీలో 800 మందికి పైగా మిస్ అయ్యారంటూ ఆంగ్ల మీడియాలో పెద్దఎత్తున కథనాలు వచ్చాయి. 15 రోజుల వ్యవధిలోనే వారంతా అదృశ్యమయ్యారని వాటి సారాంశం. ఆ వార్తలపై తాజాగా ఢిల్లీ పోలీసులు స్పందించారు. "ఢిల్లీలో వ్యక్తులు తప్పిపోతున్నారనే వార్తలకు పెయిడ్ ప్రమోషన్స్ కారణమని మేం గుర్తించాం. స్వార్థ ప్రయోజనాల కోసం చేసే ఇలాంటి ప్రచారాలను ఎట్టి పరిస్థితుల్లోను సహించబోం. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని పోలీసులు ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. గత ఏడాదితో పోలిస్తే.. కనిపించకుండా పోయినవారి సంఖ్యలో ఎలాంటి పెరుగుదల లేదని పేర్కొన్నారు. 2026లో నమోదైన కేసుల సంఖ్యలో తగ్గుదల కనిపించిందని చెప్పారు. అలాగే తప్పుడు వార్తల విషయంలో అప్రమత్తంగా ఉండాలని




హెచ్చరించారు. కానీ తాజా గణాంకాలను మాత్రం వెల్లడించలేదు. ఢిల్లీ పోలీసు విభాగం డేటాను ఉటంకిస్తూ కొన్ని జాతీయ మీడియాల్లో కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ ఏడాది జనవరి 1 నుంచి 15 మధ్యలో సగటున రోజుకు 54 మంది కనిపించకుండా పోయారని ఆ కథనాలు పేర్కొన్నాయి. ఆ లెక్కన 800 మందికిపైగా మిస్ అయ్యారని.. అందులో 509 మంది మహిళలు ఉన్నట్లు వెల్లడించాయి. కొంతమందిని గుర్తించినట్లు తెలిపాయి. దీనిపై ఆమ్‌ఆద్మీపార్టీ (AAP) విమర్శలు చేసింది. తప్పిపోయిన వ్యక్తుల నగరంగా ఢిల్లీ మారిందని అధికార భాజపాను దుయ్యబట్టింది. భాజపా ఈ విమర్శలను తోసిపుచ్చింది.

## హైదరాబాద్‌ను మండిస్తాం, భారత్‌ను ముక్కలు చేస్తాం.. లష్కరే తోయిబా బహిరంగ హెచ్చరిక

భారత్‌ను విచ్ఛిన్నం చేస్తాం అంటూ ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా బహిరంగ హెచ్చరిక జారీ చేసింది. లష్కరే తోయిబా అగ్ర కమాండర్ సయ్యద్ అబ్దుల్ రెహ్మాన్ నఖ్వీ కాశ్మీర్ సంఘీభావ దినోత్సవం పేరుతో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశాడు. లాహోర్‌లో ఈ సభ జరగ్గా రాజకీయనాయకులు సైతం పాల్గొనడం ఆశ్చర్యకరం. భారత వ్యతిరేక శక్తులను పాక్ ఎలా పెంచిపోషిస్తుందో చెప్పడానికి ఇది నిదర్శనం. ఇక సభలో ఉగ్రనేత మాట్లాడుతూ.. ఢిల్లీ, ఆగ్రాలో దాడులు చేస్తామని కాశ్మీర్ ను విముక్తి చేస్తామని ప్రతిజ్ఞ కూడా చేశాడు. అఖండ



భారతదేశాన్ని ముక్కలు ముక్కలుగా విడగొడతామని అన్నాడు. ఆగ్రాను తగలబెడతామని హెచ్చరించాడు. దక్కన్ ను మండిస్తామని.. ఢిల్లీని కదిలిస్తామని హెచ్చరించాడు. 26/11 ముంబై ఉగ్రదాడిని గుర్తు చేస్తూ తమ పూర్వీకుల త్యాగాలు వృథా కాకూడదని అన్నాడు. ఇదిలా ఉంటే పాకిస్తాన్ మర్కాజీ ముస్లిం లీగ్ కు కూడా నాయకత్వం వహిస్తున్నాడు. అంతే కాకుండా భారత్ లో అనేక దాడులకు కారణమైన (ఎల్ఈటీ) వ్యవస్థాపకుడు, సూత్రధారి ఉగ్రవాది హాఫీజ్ సయీద్ తో పాటు అతడి కుమారుడు హాఫీజ్ తల్హా సయీద్‌కు సన్నిహితుడుగా తెలుస్తోంది.

# పైజామా కాదు... మన స్టైల్!



ఇంటి నుంచి పనిచేసే వాళ్ల పెద్ద సమస్య ఏంటని అడగండి. కచ్చితంగా వచ్చే సమాధానం డ్రెస్సులే! ఇంట్లోనే ఉంటారుగా... ఇప్పడీ డ్రెస్సే ట్రెండ్, ఫలానా మోడల్‌కే డిమాండ్ వంటివి వాళ్లకు పట్టవు. చక్కగా సౌకర్యంగా మెచ్చిన పైజామాలు ఉంటే చాలు. అందుకే వాళ్ల వార్డ్‌రోబ్ కూడా వాటితోనే నిండిపోతుంది. అయితే చిక్కు ఎప్పుడొస్తుందో తెలుసా? ఒక్కసారిగా ఆఫీసుకి రమ్మన్నప్పుడు. వీడియో మీటింగ్‌లప్పుడు. బీరువాలో ఉన్నవి ఎప్పుడు బిగుతయ్యాయో గమనించుకోరు. కొత్తగా కొనుక్కున్న జాబితాలో పండక్కో, వేడుకకో తీసుకున్నవి కనిపిస్తాయి. వాటిలో మీటింగ్‌కి ఏం కూర్చుంటారు? నైట్ డ్రెస్ మీదే ఏ ఓవర్ కోటో, స్వెటరో వేసి మమ అనిపించేస్తారు. కానీ అదిచ్చే ఒత్తిడి మాత్రం తక్కువేం కాదు. మామూలు వాళ్ల తిప్పలు మాత్రం తక్కువా! బయటికి వెళ్లి, ఇంట్లోకి అడుగు పెట్టగానే మనసు ముందు ఎప్పుడెప్పుడు నైట్ డ్రెస్‌లోకి దూరదామా అనే ఆలోచిస్తుంటుంది. అది మారిస్తే కానీ... ఏదో భారమంతా పక్కన పెట్టేసినట్లు అనిపించదు.










# మిగిలిన పెరుగుతో..!

**కూరల్లాగే పెరుగు మిగిలిపోయినా మరుసటి రోజు తినడానికి కొంతమంది ఇష్టపడరు. అలాంటప్పుడు దాన్ని బయటపడేయడం కాకుండా.. కొన్ని వంటకాల తయారీలో వాడుకోవచ్చంటున్నారు నిపుణులు. తద్వారా వంటకాల రుచి పెరగడంతో పాటు ఆరోగ్యాన్నీ సొంతం చేసుకోవచ్చంటున్నారు. అదెలాగో తెలుసుకుందాం రండి..**



>> మిగిలిపోయిన పెరుగును అలాగే తినడానికి ఇష్టపడని వారు.. దాన్ని పండ్ల రసాలు, స్మూతీస్ తయారీలోనూ వాడచ్చు. ఈ క్రమంలో స్మూతీస్ చేసేటప్పుడు బ్లెండర్‌లో పండ్లు, తేనె, కొన్ని ఐస్‌ముక్కలతో పాటు కొద్దిగా పెరుగు వేసి.. బ్లెండ్ చేస్తే దాని రుచి పెరుగుతుంది.


>> మాంసాహారం వండే ముందు వాటిని మ్యారినేట్ చేయడం మనకు తెలిసిందే. అయితే ఈ క్రమంలో పెరుగును కూడా కలిపితే.. మాంసం ముక్కలు మరింత మృదువుగా మారి త్వరగా ఉడుకుతాయి. అలాగే కూర రుచి కూడా పెరుగుతుంది.

>> సలాడ్ గార్నిష్/డ్రస్సింగ్ కోసం కొత్తమీర/పుదీనా వంటి ఆకులు, నిమ్మరసం, వెల్లుల్లి ముక్కలు, ఆలివ్ నూనె.. వంటివి వాడుతుంటాం. అయితే క్రీమీగా చిలికిన పెరుగును వాటి పైనుంచి సన్నటి తీగలాగా పోస్తే.. సలాడ్ నోరూరిస్తుంది.. తింటుంటే మధ్యమధ్యలో పుల్లపుల్లగా నోటికి తగులుతుంటుంది.

>> చిప్స్, క్రాకర్స్, కాల్చిన కాయగూర ముక్కలు, ఫ్రెంచ్ ఫ్రైస్.. వంటి వాటిని వివిధ రకాల పదార్థాలతో తయారుచేసిన డిప్పింగ్ సాస్‌లో ముంచుకొని తింటుంటాం. అయితే ఈ డిప్స్ తయారీలో కొద్దిగా పెరుగును ఉపయోగిస్తే.. వాటి రుచి, చిక్కదనం పెరుగుతాయి.

>> అంతేకాదు.. పెరుగుతోనూ రుచికరమైన డిప్ తయారుచేసుకోవచ్చు. పెరుగును ఒక క్లాత్‌లో వేసి.. అందులోని నీటిని తీసేయాలి. ఇప్పుడు దీన్ని బాగా చిలికితే క్రీమీగా తయారవుతుంది.






ఇందులో మీ రుచికి తగినట్లుగా చిల్లీ ఫ్లేక్స్, మిరియాల పొడి కలుపుకోవచ్చు. కావాలంటే సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు, స్వీట్‌కార్న్.. వంటివి జత చేసుకుంటే మరింత రుచిగా ఉంటుంది.

>> మిగిలిపోయిన పెరుగుతో రైతా, మజ్జిగ చారు.. వంటివి తయారుచేసుకోవచ్చు. అలాగే ఈ పెరుగుకు నీళ్లు, చక్కెర, రోజ్‌వాటర్.. వంటి పదార్థాల్ని కలుపుకొని రుచికరమైన లస్సీ కూడా తయారుచేసుకోవచ్చు.

>> కేక్స్, మఫిన్స్, ప్యాన్‌కేక్స్.. వంటి బేకింగ్ వంటకాల్లో పెరుగు లేదంటే దాన్నే కాస్త చిలికి క్రీమీగా మారాక ఉపయోగించచ్చు. దీనివల్ల బేక్ చేశాక అవి మరింత మృదువుగా వస్తాయి. వాటి రుచీ పెరుగుతుంది.

>> క్రీమీగా చిలికిన పెరుగును చిక్కీలు, గ్రానోలా బార్స్‌పై తీగలా గార్నిష్ చేసి తీసుకుంటే.. తియ్యతియ్యగా, పుల్లపుల్లగా రుచి భలే ఉంటుంది. ఆరోగ్యానికి ఆరోగ్యం కూడా!

>> మిగిలిపోయిన పెరుగు, పండ్ల ముక్కలు, కాస్త తేనె.. ఈ మూడింటినీ పాప్సికల్ మోల్డ్స్‌లో వేసి కొన్ని గంటల పాటు డీప్ ఫ్రిజ్‌లో పెట్టేయండి. తద్వారా ఐస్‌క్రీమ్ తయారవుతుంది. ఇది రుచిగా ఉండడమే కాదు.. ఆరోగ్యానికీ మంచిది. పిల్లలకిస్తే ఎంతో ఇష్టంగా లాగించేస్తారు.





# పిల్లలకు పాలు.. మరింత రుచిగా..!



**కొంతమంది పిల్లలు పాలు తాగడానికి ఇష్టపడరు. అవి వారికి రుచించకపోవడమే ఇందుకు కారణం. దీంతో వారి శరీర ఎదుగుదలకు కావాల్సిన పోషకాలు అందకుండా పోతాయి. అలా జరగకుండా ఉండాలంటే పాలను నేరుగా కాకుండా.. వాటిలో కొన్ని పదార్థాలు కలపడం వల్ల రుచికరంగా పిల్లలకు అందించచ్చంటున్నారు నిపుణులు. మరి, అవేంటో తెలుసుకుందాం రండి..**

* పిల్లలు ఇష్టంగా పాలు తాగాలంటే.. రకరకాల పండ్ల ముక్కలు వేసి స్మూతీలుగా, మిల్క్‌షేక్స్‌గా తయారు చేసి ఇవ్వచ్చు. అయితే వీటి తయారీలో పండ్ల పరిమాణం కాస్త తక్కువగా, పాల పరిమాణం ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. తద్వారా ఎక్కువ మొత్తంలో పాలు వారికి ఇవ్వచ్చు. అలాగే చక్కెర మరీ ఎక్కువగా వేయకూడదు.



* పోషకాహార నిపుణుల సలహా తీసుకొని రుచి కోసం పాలలో కలిపే కొన్ని పౌడర్స్, పదార్థాల్ని ఎంచుకోవచ్చు. ఫలితంగా పిల్లలకు అందించే పాలు రుచిగా మారడంతో పాటు క్యాల్షియం వంటి పోషకాలు పిల్లలకు సమృద్ధిగా అందుతాయి.
* కార్న్‌ఫ్లేక్స్, చాకోస్.. వంటివి పాలలో కలిపి ఇవ్వడం వల్ల పాలు మరింత రుచిస్తాయి. ఫలితంగా వారు ఆ పదార్థాల్ని తిని పాలు తాగుతారు. ఈ క్రమంలో చక్కెర మోతాదు తక్కువ ఉన్న వాటిని ఎంచుకోవడం మర్చిపోవద్దు.
* అలాగే ఓట్‌మీల్, పాస్తా.. వంటి పదార్థాల్లో నీళ్లకు బదులుగా పాలను ఉపయోగించడం మంచిది.

MOVIE TIME

# సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో రాకాస




**టాకీస్:** టాలీవుడ్ యంగ్ హీరో సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'రాకాస' ఇప్పుడు సినీ ప్రియుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. 'మ్యాడ్' సినిమాతో యువ ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించిన సంగీత్ శోభన్ ఈసారి ఫాంటసీ,హారర్ జానర్‌లో కొత్త ప్రయోగంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ చిత్రంలో 'ఆయ్' మూవీ ఫేమ్ నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తుండగా, దర్శకురాలు మానస శర్మ ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమాను పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదెల, ఉమేష్ కుమార్ బన్సాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గతంలో నిహారిక నిర్మించిన 'కమిటీ కుర్రోళ్లు' సినిమా బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోవడంతో, ఆమె నిర్మాణంలో వస్తున్న ఈ కొత్త ప్రాజెక్ట్‌పై కూడా మంచి అంచనాలు ఏర్పడ్డాయి. యువతరానికి దగ్గరగా ఉండే కథలు, కొత్త కాన్సెప్ట్‌కి ప్రాధాన్యం ఇస్తూ నిహారిక నిర్మాణంలో వస్తున్న ప్రతి చిత్రం ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటోంది. ఇటీవల విడుదలైన 'రాకాస' టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఫాంటసీ ఎలిమెంట్స్, హారర్ బ్యాక్‌డ్రాప్, కామెడీ టచ్ అన్నీ కలగలిపి వినోదభరితంగా టీజర్ ఉండటంతో సినిమాపై బజ్ ఒక్కసారిగా పెరిగింది. సోషల్ మీడియాలో కూడా ఈ టీజర్‌కు మంచి స్పందన లభించింది. అప్పటి నుంచి సినిమా రిలీజ్ ఎప్పుడన్న ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. ఈ నేపథ్యంలో తాజాగా సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'రాకాస' చిత్రాన్ని 2026 ఏప్రిల్ 3న సమ్మర్ కానుకగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు స్పెషల్ పోస్టర్ ద్వారా వెల్లడించారు. సమ్మర్ హాలిడే సీజన్‌ను టా÷-గ్గ÷ట్ చేస్తూ వస్తున్న ఈ సినిమా ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు యువతను కూడా ఆకట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తవగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఫాంటసీ, హారర్, హిలేరియస్ కామెడీ అంశాలతో ఫుల్ ఆన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం సంగీత్ శోభన్ కెరీర్‌లో మరో ప్రత్యేక మైలురాయిగా నిలుస్తుందా అనే ఆసక్తి నెలకొంది. విభిన్న జానర్‌లో వస్తున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితం సాధిస్తుందో తెలుసుకోవాలంటే ఏప్రిల్ వరకు వేచి చూడాల్సిందే.

# విలన్‌గా మారనున్న 'శ్రీవల్లి'?



బన్నీ-అట్లీ మూవీలో క్రేజీ ట్విస్ట్

ముంబై షెడ్యూల్‌లో చేరిన రష్మిక

తొలిసారి నెగటివ్ షేడ్స్ పాత్రలో 'నేషనల్ క్రష్'

సైన్స్ ఫిక్షన్ డ్రామాలో అల్లు అర్జున్ డ్యూయల్ రోల్

దీపికా, మృణాల్ వంటి భారీ తారాగణం

**టాకీస్:** 'పుష్ప' చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్, రష్మిక మందన్న జోడీ మరోసారి బాక్సాఫీస్ వద్ద సందడి చేసేందుకు సిద్ధమవుతోంది. అయితే ఈసారి వీరిద్దరూ ప్రేమికులుగా కాదు.. ఒకరికొకరు సవాళ్లు విసురుకునే పాత్రల్లో కనిపించబోతున్నారన్న వార్త ఫిల్మ్ నగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. కోలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న భారీ బహుభాషా చిత్రంలో రష్మిక ఒక కీలక పాత్ర పోషిస్తోంది.

సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ సినిమా ప్రస్తుతం ముంబైలో చిత్రీకరణ జరుపుకుంటోంది. తాజా సమాచారం ప్రకారం.. ఈ సినిమాలో రష్మిక మందన్న ప్రతినాయిక (విలన్) ఛాయలున్న పాత్రలో కనిపించబోతోంది. తన కెరీర్‌లో ఇప్పటివరకు చూడని సరికొత్త కోణంలో ఆమె ఈ పాత్రను పోషిస్తున్నట్లు బాలీవుడ్ వర్గాల టాక్. తాజాగా ఆమె సెట్స్‌లోకి అడుగుపెట్టడంతో ఈ ప్రచారం మరింత బలపడింది. సైన్స్ ఫిక్షన్ కథాంశంతో సాగే ఈ విజువల్ వండర్‌లో అల్లు అర్జున్ రెండు భిన్నమైన గెటప్స్‌లో అలరించనున్నట్లు తెలుస్తోంది. ఇందులో బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణె కథానాయికగా నటిస్తుండగా.. మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్ వంటి స్టార్ హీరోయిన్లు కూడా ముఖ్య పాత్రల్లో కనిపించను న్నారని సమాచారం. దీనిపై చిత్ర యూనిట్ నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉ న్నప్పటికీ, భారీ తారాగణం ఉ ండటంతో ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి.

## 11న ఓటీటీలోకి అనగనగా ఒక రాజు



**టాకీస్:** ఈ ఏడాది సంక్రాంతికి థియేటర్లలో విడుదలైన సినిమాల్లో 'అనగనగా ఒక రాజు' ఒకటి. ఈ మూవీ ఓటీటీ రిలీజ్ డేట్ ఖరారైంది. ఈనెల 11 నుంచి 'నెట్‌ఫ్లిక్స్' లో స్ట్రీమింగ్ కానుంది. గోదావరి నేపథ్యంతో కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన 'అనగనగా ఒక రాజు' పండగ సినిమా అనిపించుకుంది. తన కామెడీ టైమింగ్ ఎలాంటిదో హీరో నవీన్ పొలిశెట్టి ఈ చిత్రంతో మరోసారి నిరూపించారు. ఆయనకు జోడీగా నటించిన మీనాక్షి చౌదరి అందం, అభినయంతో ఆకట్టుకున్నారు. ఈ మూవీలో చమ్మక్ చంద్ర, 'సంక్రాంతికి వస్తున్నాం' ఫేమ్ బుల్లిరాజు, రావు రమేశ్ తదితరులు సందడి చేశారు. దర్శకుడు మారి తెరకెక్కించిన ఈ సినిమా జనవరి 14న విడుదలైన సంగతి తెలిసిందే. రూ.100? కోట్లు కలెక్ట్ చేసిన సందర్భంగా.. హీరో నవీన్‌కు ప్రొడ్యూసర్ నవీన్ ఎర్నేని తాజాగా కంగ్రాట్స్ చెప్పారు. తమ కాంబినేషన్‌లో మరో మూవీ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా అని తెలిపారు. గౌరవపురం జమీందార్ గోపరాజు మనవడు రాజు (నవీన్ పొలిశెట్టి). జమీందార్ మనవడు అనే పేరు తప్ప ఆస్తులేమీ మిగలకపోవడంతో ఆర్థిక కష్టాలతో సతమతమవుతూ, పగటి కలలు కంటూ కాలం గడుపుతుంటాడు. బాగా డబ్బున్న కుటుంబానికి చెందిన అమ్మాయిని పెళ్లి చేసుకుంటే జీవితంలో స్థిరపడిపోవచ్చనే నిర్ణయానికొస్తాడు. చారులత (మీనాక్షి)ని చూశాక ఆమే తన రాణి అయితే కష్టాలన్నీ గట్టెక్కేయొచ్చని భావించి, ఆమె మనసుని గెలచుకోవాలని రంగంలోకి దిగుతాడు. మరి, చారులత మనసుని ఎలా గెలిచాడు? ఆమె జీవితంలోకి వచ్చాక రాజు కష్టాలు తొలగిపోయాయా? రాజు రాజకీయాల్లోకి అడుగుపెట్టాల్సిన అవసరం ఎందుకొచ్చింది? అన్నదే మిగతా కథ.

# మాదక ద్రవ్యాల ప్రభావంతో.. అల్లుకున్న యుఫోరియా

**టాకీస్:** ఎన్నో విజయవంతమైన చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ గుణశేఖర్.. . కానీ, కొన్నేళ్లుగా ఆయన సినిమాలేవీ ఆశించిన స్థాయిలో అలరించలేకపోయాయి. ఈ నేపథ్యంలోనే ఈసారి విజయమే లక్ష్యంగా యువతరాన్ని దృష్టిలో పెట్టుకుని తీసిన చిత్రం 'యుఫోరియా' శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. చైత్ర (సారా అర్జున్) ఓ పెద్దింటి అమ్మాయి. చదువులో టాపర్. ఐఏఎస్ అవ్వాలన్నది తన లక్ష్యం. దాని కోసమే పట్టుదలగా పరీక్షలకు సిద్ధమవుతుంటుంది. ఓరోజు తన మిత్రురాలు ఓ పబ్ పార్టీకి పిలవడంతో అమ్మానాన్న అనుమతితో ఆ పార్టీకి వెళ్తుంది. అక్కడే వికాశ్ (విఘ్నేశ్ గవిరెడ్డి)తో పాటు అతని మిత్ర బృందం పరిచయమవుతుంది. చైత్ర అందచందాలు చూసి ఆకర్షితుడైన వికాశ్.. ఆమెపై కన్నేస్తాడు. తను తిరిగి వెళ్తున్న సమయంలో కారులో సరదాగా బయటకు వెళ్దామని ఆఫర్ చేస్తాడు. అయితే వికాశ్‌పై స్నేహభావంతో అతని కారెక్కిన చైత్రకు చేదు అనుభవం ఎదురవుతుంది. డ్రగ్స్ మత్తులో ఉన్న వికాశ్‌తో పాటు అతని మరో నలుగురు మిత్రులు ఆమెపై దారుణ రీతిలో అత్యాచారానికి పాల్పడతారు. మరి ఆ తర్వాత ఏమైంది? రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ రేప్ కేసును సిటీ కమిషనర్ జయదేవ్ (గౌతమ్ మేనన్) ఎలా ఛేదించారు? పేరు మోసిన రాజకీయ నేతలు, వ్యాపారవేత్తల పిల్లలు నిందితులుగా ఉన్న ఈ కేసును పరిష్కరించే క్రమంలో ఎదురైన సవాళ్లేంటి? ఈ కథ లో వింధ్య వేములపల్లి (భూమిక) పాత్రకి ఉన్న ప్రాధాన్యత ఏంటి? ఆమె 'నేను నేరం చేశాను.. శిక్ష విధించండి' అంటూ' హైకోర్టు మెట్లు ఎక్కడానికి వెనకున్న కారణమేంటి? కమిషనర్ జయదేవ్




ప్రారంభించిన 'ఆపరేషన్ యుఫోరియా' లక్ష్యం ఏంటి? అన్నది మిగిలిన కథ. యువతరం మాదకద్రవ్యాలకు అలవాటు పడితే ఏమవుతుంది.. ఆ మత్తులో విచక్షణ కోల్పోయి చేసే తప్పులకు పిల్లల జీవితాలతో పాటు కన్నవాళ్ల జీవితాలు ఎలా తలకిందుల య్యాయి? అనేది ఈ చిత్ర సారాంశం. రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన జూబ్లీహిల్స్ పబ్ అత్యాచార ఘటనతో పాటు మరికొన్ని కీలక సంఘటనల్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ కథను అల్లుకున్నట్లు అర్థమవుతోంది. నిజానికి ఈ చిత్ర ట్రైలర్‌తోనే సినిమా కథేంటి? అదెలా సాగనుందన్నది ముందే క్లారిటీగా చెప్పేశారు దర్శకుడు గుణశేఖర్. కాకపోతే దీన్ని ఆయన తెరపై ఏ కోణంలో ఆవిష్కరించారు? దీనిపై ఎంత లోతుగా చర్చించారన్నది అందరిలోనూ ఆసక్తిరేకెత్తించింది. అత్యాచార ఘటనకు సంబంధించిన వార్తల్ని అన్నింటిని ఓ దగ్గర పోగేసి తీసిన సినిమా ఇది. దీంతో ఆసక్తికర డ్రామాగా సాగాల్సిన మూవీ ఒక డాక్యుమెంటరీలా అనిపిస్తుంది.చైత్ర అత్యాచార ఘటన కేసు ఇన్వెస్టిగేషన్ మొదలయ్యాకే కథలో కాస్త సంఘర్షణ కనిపిస్తుంది.

# అర్జున్ కూతురు హీరోయిన్‌గా సీతాపయనం

**ఈనెల 14న గ్రాండ్‌గా విడుదలకు సన్నాహాలు**

**టాకీస్:** యాక్షన్ కింగ్ అర్జున్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన విభిన్న కథా చిత్రం 'సీతా పయనం'. శ్రీ రామ్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై రూపొందిన ఈ సినిమా ద్వారా అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్ వెండితెరకు కథానాయికగా పరిచయం అవుతుండటం విశేషం. నిరంజన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ వంటి దిగ్గజ నటులు కీలక పాత్రలు పోషించగా, అర్జున్ స్వయంగా ఒక ప్రత్యేక పాత్రలో మెరవనున్నారు. అలాగే ఆయన మేనల్లుడు, యాక్షన్ ప్రిన్స్ ధ్రువ సర్జా కూడా ఈ మూవీలో స్పెషల్ కామియో రోల్‌లో కనిపించబోతున్నారు. ఈ సినిమాను ప్రేమికుల రోజు కానుకగా ఫిబ్రవరి 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది.

ప్రస్తుతం అన్ని రకాల పోస్ట్ ప్రొడక్షన్ పనులతో పాటు సెన్సార్ కార్యక్రమాలను కూడా పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఇప్పటికే పాజిటివ్ బజ్‌ను సొంతం చేసుకుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటికే విడుదలైన పాటలు, ఇతర కంటెంట్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్‌కు నచ్చే హృద్యమైన అంశాలతో పాటు, అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా ఈ చిత్రాన్ని అర్జున్ అద్భుతంగా తీర్చిదిద్దారు. తెలుగుతో పాటు కన్నడ, తమిళం, మలయాళం మరియు హిందీ భాషల్లో ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో భారీగా విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. సాంకేతికంగా కూడా ఈ సినిమా అత్యున్నత ప్రమాణాలతో రూపొందింది. జి. బాలమురుగన్ సినిమాటోగ్రఫీ అందించగా, ప్రముఖ రచయిత సాయి మాధవ్ బుర్రా పదునైన డైలాగ్స్ రాశారు. యాక్షన్ కింగ్ సినిమా అంటేనే ఫైట్స్ స్పెషల్‌గా ఉంటాయి కాబట్టి, ఈ చిత్రంలోని స్టంట్ సన్నివేశాలకు కిక్ యాస్ కాళీ కొరియోగ్రఫీ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. వినూత్న ప్రచార కార్యక్రమాలతో ప్రేక్షకుల్లోకి వెళ్తున్న మేకర్స్, త్వరలోనే సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఫిబ్రవరి 14న ఐదు భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న 'సీతా పయనం' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో వేచి చూడాలి.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.